Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, సెప్టెంబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 09 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## హైదరాబాద్ మెట్రో రెండోదశ పనులకు గ్రీన్ సిగ్నల్..



హైదరాబాద్: ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 116.2 కి.మీ. పనులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెండ్రోజుల కిందట ఆమోదం తెలిపారు. మరోవైపు మెట్రో రెండో దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తుది మెరుగులు దిద్దుతోంది. మ్నొత్తం రూ.32,237 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్‌ఎస్ రెడ్డి తెలిపారు. 2లో

## త్వరలో ఆర్టీసీలో 3000 ఉద్యోగాల భర్తీ

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





హైదరాబాద్ :

త్వరలో టీజీఎస్ ఆర్టీసీలో 3 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. అందుకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంస్థలో మిగిలిన ఖాళీలను సైతం భర్తీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ, కారుణ్య నియామకాలపై దృష్టి పెడతామన్నారు. ఆదివారం కరీంనగర్‌లో 33 ఎలక్ట్రిక్ బస్సును మంత్రి పొన్నం ప్రారంభించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దసరా పండగ లోపు ఉద్యోగులకు బకాయిలు లేకుండా చేసే ప్రయత్నం అయితే చేస్తున్నట్లు తెలిపారు. గత పదేళ్లుగా ఆర్టీసీలో ఉద్యోగులు, బస్సుల సంఖ్య బాగా తగ్గిపోయిందన్నారు. గతంలో కష్టాలను ఎదురుకొన్న ఆర్టీసీ ప్రస్తుతం స్వంతంగా బస్సులు కొనుగోలు చేస్తుందని చెప్పారు.

మిగతాది 2లో



2లో

## మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

### మంత్రి శ్రీధర్‌బాబు హామీ

హైదరాబాద్:

మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చుతామని అన్నారు. సొంతిల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్‌బాబు మాటిచ్చారు. అందరినీ కాపాడుకునే బాధ్యత తమ ప్రభుత్వానిదని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌ను వరల్డ్ బెస్ట్ సిటీగా మారుస్తామని అన్నారు. పీపీపీ కింద మూసీ ప్రాజెక్ట్ చేపడతామని ప్రకటించారు. మూసీలోకి గోదావరి నీళ్లు తీసుకువస్తామని అన్నారు. మూసీపై లింక్ రోడ్లు నిర్మిస్తామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. మూసీ ప్రక్షాళనపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా ఏం చేసింది? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు మొసలికన్నీరు కారుస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు.

## అక్టోబర్ 2న కొత్త రాజకీయపార్టీ ప్రారంభం

### రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్



మిగతాది 2లో

పాట్నా:

రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించ నున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ' అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు. కాగా, 2022 అక్టోబర్ 2న చేపట్టిన 'జన సూరాజ్' పాద యాత్ర మొదటి దశలో భాగంగా బీహార్‌లో 60 శాతం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పితృ వియోగం..

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. మంత్రి ఉత్తమ్‌కు పితృ వియోగం కలిగింది. అనారోగ్య సమస్యలు, వయో భారం కారణంగా ఉత్తమ్ తండ్రి పురుషోత్తం రెడ్డి ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచారు. దీంతో మంత్రి ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఇవాళ ఉదయం పరిస్థితి విషమించడంతో ప్రాణాలు కోల్పోయారు. 2లో

## హైదరాబాద్‌లో వందల చెరువులు ఆక్రమణకు గురయ్యాయి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్:

మూసీ పునర్జీవం కార్యక్రమంలో నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శాన్ ఫ్రాన్సిస్కోలో తెలుగు కమ్యూనిటీ అండ్ గ్రీట్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ కూల్చివేతలపై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో వందల చెరువులు కనపడకుండా పోయాయని చెప్పారు. చెరువులు పూర్తిగా ఆక్రమణలకు గురికాకుండా ఆపాలనేది తమ ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. మూసీ నదిలో మంచినీరు పారించడం పార్కులు తయారు చేయాలనేది ప్రభుత్వం ఆలోచన అని వివరించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడటమే ప్రభుత్వ ఉద్దేశమని చెప్పుకొచ్చారు. మూసీ నది పరివాహక ప్రాంతంలో 2లో

## బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ :

తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడడం కష్టమే.. ఆయన రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బామ్మర్దితో లీగల్ నోటీసు పంపితే.. నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడడం బంద్ చేస్తా అనుకుంటున్నావా..? అని కేటీఆర్ అడిగారు. బామ్మర్దికి అమృతం పంచి.. పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయన డిపార్ట్ మెంట్‌లోనే ఆయన బామ్మర్ది శోద కంపెనీకి రూ. 1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది ముమ్మాటికీ నిజం. మిగతా 2లో

## మన్ కీ బాత్‌లో తెలంగాణ ప్రజలపై ప్రశంసలు కురిపించిన ప్రధాని మోదీ..!



2లో

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ ప్రజలపై ప్రశంసలు కురిపించారు. తాజాగా తన 114వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో ఆయన చాలా అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను మెచ్చుకున్నారు. అనుకున్న లక్ష్యం కంటే ఎక్కువగా మొక్కలను నాటడం ద్వారా తెలంగాణ ప్రజలు కొత్త రికార్డు సృష్టించారని అన్నారు. తెలంగాణతోపాటు ఉత్తరప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కూడా రికార్డు సాధించాయని పేర్కొ న్నారు. ఇదంతా 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా జరిగిందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ జూన్‌లో

# త్వరలో ఆర్టీసీలో 3000 ఉద్యోగాల భర్తీ




కేవలం హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల కోసం 2,500 బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తులో ఆర్టీసీని రక్షించే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు పరిధిలో డిజిల్‌తో నడిచే బస్సులను తగ్గించి.. వాటి స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు నడిపాలనుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల సమయాల్లో విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సులు నడిపే విదంగా చర్యలు తీసుకుంటామన్నారు. కరీంనగర్‌లో రవాణా పరంగా అన్ని సౌకర్యాలు ఉండే విదంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం, మహిళల ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఇప్పటి వరకు 92 కోట్ల మంది ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేశారని వివరించారు. రూ.3,200 కోట్ల విలువైన ఉచిత ప్రయాణాలు మహిళలకు అందించిన ఘనత ఈ కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. గతేడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే పథకాన్ని అమలు చేస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో పొందు పరిచింది. దీంతో ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఓటరు పట్టం కట్టాడు. దాంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనుకున్నట్లే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ పథకాన్ని అమలు చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తామని ప్రకటించింది. కర్ణాటకలో సైతం ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. అక్కడ సైతం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన విషయం విధితమే.

## హైదరాబాద్ మెట్రో రెండోదశ పనులకు గ్రీన్ సిగ్నల్..

ఈ దశలోనే కొత్తగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీకీ సైతం మెట్రో సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల్లో భాగంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మారుస్తూ కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఆరాంఘర్-బెంగళూరు హైవే, కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి నూతన లైన్ ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిలో భాగంగా నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకూ(కారిడార్-4) 36.6 కి.మీ. మేర నూతన లైన్ నిర్మాణానికి పచ్చా జెండా ఊపింది. అలాగే శంషాబాద్ విమానాశ్రయం కారిడార్‌లో సుమారు 1.6కి.మీ. మేర భూగర్భ మెట్రో మార్గానికి సైతం ఆమోదం తెలిపింది. మరోవైపు రూ.8వేల కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసే ఫ్యూచర్ సిటీకి మెట్రో సేవలు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ఎస్ రెడ్డి వెల్లడించారు. వీటికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.

## మూసీ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

మల్లన్న సాగర్ నిర్వాసితులకు బీఆర్ఎస్ ఏం చేసింది అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. గతంలో తాము మల్లన్నసాగర్ దగ్గరకు వెళ్తే అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. పోలీసులతో తమను అరెస్టు చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు తాము బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్నామా అని మంత్రి శ్రీధర్‌బాబు నిలదీశారు. కొంతమంది అవకాశవాదులు కాంగ్రెస్ నేతలను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్ పరిధిని దాచిపెట్టి విక్రయాలు చేసిన బిల్డర్లపై చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు హెచ్చరించారు. మూసీని పరిరక్షించుకోవాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని.. అందుకోసం చర్యలు తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పితృ వియోగం..

దీంతో పురుషోత్తం రెడ్డి భౌతికకాయాన్ని సందర్శనార్థం ఆస్పత్రి నుంచి ఉత్తమ్ ఇంటికి తరలించారు. దీంతో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివస్తున్నారు. ఇవాళ సాయంత్రం 6గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరగనున్నాయి. అయితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పితృ వియోగం కలగడంపై పలువురు నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం సహా పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సంతాపం తెలియజేశారు. ఇప్పటికే ఆయన ఇంటి వద్దకు పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు చేరుకుంటున్నారు. బీఆర్ఎస్ నేతల పరామర్శ.. పురుషోత్తం రెడ్డి మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ఉత్తమ్ నివాసం వద్దకు బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు వివేక్ గౌడ్, డాక్టర్ సంజయ్ చేరుకున్నారు. పురుషోత్తం రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. స్వగ్రామంలో విషాదం.. మరోవైపు మంత్రి ఉత్తమ్ తండ్రి మృతితో వారి స్వస్థలం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పురుషోత్తం రెడ్డి మరణ వార్త విన్న గ్రామస్థులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించేందుకు పలువురు గ్రామస్థులు పెద్దఎత్తున హైదరాబాద్‌కు తరలివస్తున్నారు. దీంతో ఇవాళ సాయంత్రం వరకూ సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచనున్నారు.

## గురుకుల సమస్యలు పట్టవా?

రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ తదితర అట్టడుగు వర్గాల విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యనందిస్తూ, వారి బంగారు భవితకు బాటలు వేస్తున్న గురుకుల విద్యాసంస్థలు ఇప్పుడు సమస్యలతో సతమతమవుతున్నాయి. స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత విస్తృత సంఖ్యలో గురుకులాలు అందుబాటులోకి వచ్చాయి. కార్పొరేట్‌తో సమానంగా పేద, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు విద్యనందిస్తున్నాయి. ఉన్నత విద్యకు, ఉపాధి సాధనకు కావలసిన తర్ఫీదును ఇచ్చే శిక్షణ కేంద్రాలు గానూ గురుకులాలు రూపుదిద్దుకున్నాయి. వేలమంది నిరుపేద విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజినీర్లుగా తీర్చిదిద్దుతూ దేశానికే తలమానికంగా తెలంగాణ గురుకులాలు నిలుస్తున్నాయి. ఇది నాణేనికి ఒక పార్శ్వం. మరోవైపు ఊపర్ షేర్వానీ.. అందర్ పరేషానీ' అన్న చందంగానే తయారైంది గురుకులాల పరిస్థితి. గురుకుల విద్యార్థులు, బోధన ఉద్యోగులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. గడిచిన 10 నెలలుగా అసలు గురుకులాల్లో ఏం జరుగుతున్నదో తెలియని దుస్థితి నెలకొన్నది. పాలన మొత్తం గాడి తప్పిపోయింది. ఇప్పటివరకు సాధించిన ప్రాభవం క్రమంగా మసకబారుతున్నది. ముందుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిద్దాం. గురుకుల విద్యాలయాలు అత్యధికంగా అద్దె భవనాల్లో, అరకొర వసతుల నడుమ కొనసాగుతున్నాయనే క్షేత్రస్థాయి పరిస్థితులను పట్టించుకోకుండానే అన్ని గురుకులాలకు ఒకేరకమైన పని వేళలను నిర్ణయించింది. తెరిపి లేకుండా కొనసాగే ఈ టైంటేబుల్ వల్ల విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. చాలీచాలని మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లలో కేవలం అరగంటలో స్కూల్, జూనియర్ కాలేజీకి చెందిన 640 మంది, డిగ్రీ కాలేజీలో చదివే 840 మంది విద్యార్థులు ఎలా కాలకృత్యాలను తీర్చుకోగలరు? ఎలా తయారవగలరు? అనేది టైంటేబుల్‌ను రూపొందించిన పెద్దలే చెప్పాలి.ఇక భవనాల అద్దెలను 8 నెలలుగా చెల్లించకపోవడంతో యాజమాన్యాలు వసతులు కల్పించడం మానేశాయి. గురుకుల ఉపాధ్యాయులు బోధనేతర పనుల భారంతో ఒత్తిడికి లోనవడమే కాదు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఇబ్బందవుతున్నది. ఇంతచేసినా ఒకటో తారీఖున జీతం అందుతుందా అంటే అదీ లేదు. ఏ సొసైటీలో ఎప్పుడు పడుతుందో తెలియని దుస్థితి. ఇవీ గాక ప్రమోషన్లు, బదిలీలకు ఒక్కో సొసైటీలో ఒక్కో నిబంధన. ప్రమోషన్ ఇవ్వకపోవడం వల్ల ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లు, లైబ్రేరియన్‌లు, ఫిజికల్ డైరెక్టర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారు. అదేవిధంగా వివిధ జాతీయస్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చి, అనేక ఉత్తమ ర్యాంకులు సాధించిపెడుతూ పేరు ప్రతిష్ఠలు తెచ్చిపెడుతున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఇంతకు పూర్వం ఇస్తున్న నగదు ప్రోత్సాహకాలను ఆపేయడం తీవ్ర నిరాశకు గురిచేస్తున్నది. పేరుకే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తప్ప గురుకులంలో పనిచేస్తున్న సిబ్బందికి సర్వీస్, పే ప్రొటెక్షన్ లేదు. హెల్త్ కార్డు సౌకర్యం వర్తించదు.కామన్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయడంతోపాటు, కామన్ సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలి. ప్రజాభవన్‌ను ఆశ్రయించాం. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆశాజనకమైన ప్రకటనలు వెలువడిన దాఖలాల్లేవు. ఈ నేపథ్యంలోనే దశలవారీ ఆందోళన చేపట్టి సమస్యను నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని నిర్ణయించాం. అందులో భాగంగానే సెప్టెంబర్ 17, 18వ తేదీల్లో పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాం. సెప్టెంబర్ 23, 24 తేదీలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, వివిధ ముఖ్య కార్యదర్శులకు, అన్ని గురుకుల సంస్థల కార్యదర్శులకు మెమోరాండాలు సమర్పించాం. టైంటేబుల్ మార్పుతో సహా ఇతర ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావాలన్న నేపథ్యంలో సెప్టెంబర్ 28న అన్ని గురుకుల విద్యాలయాల ప్రాంగణాల్లో చాక్‌డౌన్, పెన్‌డౌన్ కార్యక్రమానికి పిలుపునిచ్చాం. గురుకుల సమస్యలపైన ప్రస్తుత ప్రభుత్వం ఇకనైనా స్పందించాలని కోరుతున్నాం. గురుకుల ఉపాధ్యాయులతో చర్చలు జరిపి గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో నిరవధిక పోరాటాలను చేపడుతామని తెలియజేస్తున్నాం.

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌ను చిదిమేయొద్దు!

హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌కు ఇప్పుడు ఒక ట్రిగ్గర్ పాయింట్ లేదు. ఇప్పట్లో పెద్దగా ఆశలు పెట్టుకోవద్దు. ఐటీ



పరిశ్రమల ద్వారా హైదరాబాద్‌లో హఠాత్తుగా రియల్ ఎస్టేట్ బూమ్ వచ్చినట్టు వస్తుంది అని, అలా పెరుగుతుందని ఆశలు అసలే పెట్టుకోవద్దు. ట్రిగ్గర్ పాయింట్ లేదు కాబట్టి ఎదుగుదల పెద్దగా ఉండదు. రియల్ ఎస్టేట్ రంగంలో చాలాకాలం నుంచి ఉన్న ఒక రియల్ ఎస్టేట్‌కు చెందిన వారు చెప్పినమాట. గతంలోనైనా, ఇప్పుడైనా అమెరికాలో ఉన్నా, కెనడాలో ఉన్నా ప్రపంచంలో ఏ మూల ఉన్నా ఇద్దరు తెలుగు వారు కలుసుకున్నప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ గురించి తప్పనిసరిగా మాట్లాడుకుంటారు. గతంలో మాట్లాడారు, ఇప్పుడూ మాట్లాడుకుంటున్నారు. అయితే ఆ మాటల్లో తేడా ఉన్నది. గతంలో రియల్ ఎస్టేట్ ఎలా దూసుకువెళ్తుందో మాట్లాడుకునేవారు. ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఎలా చల్లబడిందో మాట్లాడుకుంటున్నారు. తెలుగువారు ఆంధ్ర, తెలంగాణ అని వేరుపడినా ప్రపంచంలో ఏ మూలకున్న తెలుగువాడికైనా రియల్ ఎస్టేట్ రాజధాని హైదరాబాద్ నగరమే. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారు, ఉత్తరాదికి చెందినవారు కూడా హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌పై విశ్వాసం ఉంచి పెట్టుబడి పెట్టారు. దీనికి క్రమంగా మసకబారుతున్నది. దేశంలోని మెట్రో నగరాలన్నిటికన్నా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ ఎక్కువగా మందగించింది. ప్రాప్ ఈక్విటీ నివేదిక ప్రకారం.. జూలై, సెప్టెంబర్ త్రైమాసిక నివేదిక ప్రకారం కొత్త వెంచర్ల ప్రారంభంలో 54 శాతం తగ్గగా, అమ్మకాలు 42 శాతం తగ్గాయి. తగ్గుదలలో ప్రధాన మెట్రో నగరాలు అన్నిటికన్నా హైదరాబాద్‌లోనే ఎక్కువ తగ్గుదల నమోదైంది. జూలై, సెప్టెంబర్ త్రైమాసికంలో 2023లో 25,370 కొత్త ఇండ్ల నిర్మాణం జరిగితే, అదే ఈ సంవత్సరం 11,601 ఇండ్లు మాత్రమే. దీనికి అనేక కారణాలున్నట్టు నివేదిక చెప్తున్నది. అవసరానికి మించి సరఫరా ఉండటం, రేట్ల పెరుగుదలతో పాటు హైడ్రా హడావుడి సైతం రియల్ ఎస్టేట్ స్లంప్‌కు ప్రధాన కారణం. ఇదే కాలంలో దేశంలో ప్రధాన నగరాల్లో ఇండ్ల నిర్మాణం 11 శాతం, కొత్త వెంచర్ల ప్రారంభం 18 శాతం తగ్గినట్టు నివేదిక. దేశవ్యాప్తంగా గృహ నిర్మాణం తగ్గినా హైదరాబాద్‌లో ఈ తగ్గుదల చాలా ఎక్కువగా ఉన్నది. శాసనసభ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్‌కు చుట్టుపక్కల ఉన్న భూముల ధరలు హఠాత్తుగా పడిపోయాయి. అంతకుముందు హైదరాబాద్ ప్రధాన ప్రాంతాల్లో ఇంటి స్థలాల కన్నా ఎక్కువ స్పీడ్‌గా భూముల ధరలు పెరిగాయి. నగర శివారుకు దగ్గరగా ఉన్న గ్రామాల్లో ఎకరం రెండు కోట్ల ధర పలికిన భూములు ఇప్పుడు కోటి రూపాయలకు కూడా కొనేవారు లేరనే మాటలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సంస్థలన్ని అనుమతులు ఇచ్చిన తర్వాత బ్యాంకులు లోన్లు ఇచ్చిన తర్వాత నిర్మించిన గృహాలను కూడా హైడ్రా కూల్చివేయడంతో కొనుగోలు దారుల్లో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. అనవసర రిస్క్ ఎందుకని కొనుగోలుకు దూరంగా ఉంటున్నారు. చెరువుల ఆక్రమణలను తొలగించడం మంచి నిర్ణయమే. మరి ఇక్కడ నిర్మాణాలకు అనుమతి ఇచ్చినవారిపై చర్యలేవీ? అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటారని మీడియాకు లీకేజీ వార్తలు ఇవ్వడం తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఒక సామాన్యుడు ప్రభుత్వ సంస్థలు ఇచ్చిన అనుమతి పత్రాలు కాకుండా ఇంకెలా సొంతంగా పరిశోధన చేయాలి. హెచ్ఎండీఏ అనుమతి ఇచ్చిన తర్వాత కొనుగోలు చేసిన వారి ఇండ్లను కూడా హైడ్రా కూల్చేసింది. ఇక ఇళ్ల కొనుగోలుదారులు ఏ పత్రాలు చూడాలి. తెలంగాణ ఏర్పడినప్పుడు రియల్ ఎస్టేట్ పడిపోతుందనుకున్నారు కానీ, ఆరు నెలలకు మించి స్తబ్ధత లేదు. పైగా ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, లాభాలు పెరిగాయి. ఏడాది నుంచి ఈ రంగంలో స్తబ్ధత నెలకొన్నది. దీన్ని ప్రభుత్వం గ్రహించాలి. రియల్ ఎస్టేట్ ధరలు ఆకాశాన్నంటాయి. ఇప్పుడు పడిపోవడం మంచిదే కదా అనే వాదనలు కూడా వినిపిస్తాయి. హైటెక్ సిటీ భవన నిర్మాణ భూమి పూజ సమయంలో అక్కడ లక్ష రూపాయలకు ఎకరం. హైటెక్ సిటీ నిర్మాణం జరిగి ఐటీ రంగంలో దేశంలోనే రెండవ స్థానంలో నిలిచిన తర్వాత లక్ష రూపాయలకు అరగజం స్థలం కూడా దొరకని పరిస్థితి. అక్కడ ఎకరా లక్ష పలికినప్పుడు ఉపాధి అవకాశాలు ఎక్కువ ఉండేవా? అరగజం లక్షకు పలికినప్పుడు ఉపాధి అవకాశాలు ఎక్కువ ఉండేవో చూస్తే తెలుస్తుంది. స్టాక్ మార్కెట్ అయినా, రియల్ ఎస్టేట్ అయినా ధరలు పెరుగుతున్నప్పుడు, ధరలు పెరుగుతాయనే నమ్మకం ఉన్నప్పుడే ఇన్వెస్ట్‌మెంట్ చేస్తారు. దీనివల్ల కొన్ని లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. గృహ నిర్మాణరంగం మందగించడంతో సిమెంట్, స్టీల్ పరిశ్రమలు కూడా మందగిస్తాయి. పెట్టుబడులు నిలిచిపోతున్నాయి. అమెరికాలో ఉన్న తెలుగువారు సైతం భూములు, ప్లాట్స్, ఇండ్లపై ఇన్వెస్ట్ చేస్తారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ మందగించడంతో బెంగళూరుపై దృష్టిసారిస్తున్నారు. రాష్ట్ర విభజన సమయంలో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోతుందని విస్తృతంగా ప్రచారం జరిగింది. తెలంగాణ ఏర్పాటును కోరుకున్నవారు సైతం కొంతవరకు ఈ ప్రచారాన్ని నమ్మరు. ఐతే దీన్ని గ్రహించిన బీఆర్ఎస్ పాలకులు చాకచక్యంతో వ్యవహరించి రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చారు. పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ రంగంలోకి పెట్టుబడులు వచ్చాయి. సహజంగా తమ పెట్టుబడులకు తగిన లాభం వచ్చినప్పుడు ఆ పెట్టుబడులు మరింతగా పెరుగుతాయి. ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. పదేండ్ల బీఆర్ఎస్ పాలానా కాలంలో అదే జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే భూములపై తొలి దెబ్బపడింది. నిజానికి అప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి వ్యతిరేక చర్యలు చేపట్టలేదు కానీ, హఠాత్తుగా భూముల ధరలు పడిపోయాయి. భూములపై కొత్త ఇన్వెస్ట్‌మెంట్‌లు నిలిచిపోయాయి. 'నేను రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చాను, రియల్ ఎస్టేట్ గురించి నాకు చెప్తారా?' అని ఓ విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మరింత పుంజుకోవడానికి రేవంత్‌రెడ్డి ఏదో చేస్తారని ఆశించినవారు కూడా చాలా మంది ఉన్నారు. కానీ, ఏమీ జరగలేదు. పురోగతి మాట దేవుడెరుగు, రియల్ ఎస్టేట్ రంగం తిరోగమనం వల్ల ఆ రంగంలోకి పెట్టుబడులు తగ్గుతాయి. అదే సమయంలో ఆ మేరకు రియల్ ఎస్టేట్ రంగంలో ఉపాధిలో అవకాశాలు తగ్గిపోతాయి. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని తేలిపోయింది. బాబు పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐటీ దెబ్బ తింటుందని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఓ దశలో ఈ ప్రచారానికి వైయస్ రాజశేఖర్‌రెడ్డి సైతం కంగారు పడ్డారు. అప్పటివరకు ఉచిత విద్యుత్తు అంటూ రైతులపైనే ఫోకస్ చేసిన వైఎస్సార్ చివరి దశలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐటీ రంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తామని ప్రచారం చేశారు. భయపడినట్టుగా ఏమీ జరగలేదు కానీ, ఐటీ ఎగుమతులు మరింతగా పెరిగాయి. ఇక రాష్ట్ర విభజన సమయంలోనూ ఇదేవిధంగా ఐటీ రంగం వెళ్లిపోతుందని ప్రచారం చేశారు. కానీ మరింతగా ఐటీ ఎగుమతులు పదేండ్లలో పెరిగాయి. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు హైదరాబాద్ వచ్చాయి. టీడీపీ బాబు, కాంగ్రెస్ వైఎస్సార్, టీఆర్ఎస్ కేసీఆర్ హయాంలో హైదరాబాద్‌లో ఐటీరంగం పెరుగుతూనే పోయింది తప్ప ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. అదేవిధంగా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెరుగుతూనే పోయాయి కానీ, తగ్గలేదు. తెలంగాణ ఏర్పడినప్పుడు రియల్ ఎస్టేట్ పడిపోతుందనుకున్నారు కానీ, ఆరు నెలలకు మించి స్తబ్ధత లేదు. పైగా ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, లాభాలు పెరిగాయి. ఏడాది నుంచి ఈ రంగంలో స్తబ్ధత నెలకొన్నది. దీన్ని ప్రభుత్వం గ్రహించాలి. ఎన్నికల ముందు రాచకొండలో కొత్త నగరాన్ని నిర్మిస్తామని పీసీసీ అధ్యక్షునిగా రేవంత్‌రెడ్డి ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత ఇప్పుడు ముచ్చర్ల ప్రాంతంలో హైదరాబాద్, సికింద్రాబాద్, హైటెక్ సిటీ సరసన 4వ నగరంగా ఫ్యూచర్ సిటీ నిర్మిస్తామని ప్రకటించారు. ఔషధ నగరం కోసం గత ప్రభుత్వం సేకరించిన భూమి ఇది. ఇక్కడ కొత్త నగరం నిర్మిస్తామని సీఎం హామీ. ఉన్న నగరంలోనే రియల్ ఎస్టేట్‌ను స్తబ్ధతగా మార్చారు. కొత్త నగరం ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో తెలియదు. రాజకీయం ఎలా ఉన్నా ఉపాధి రంగాలను దెబ్బతీయవద్దు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏదో ప్రాజెక్టులు ఇస్తుందని ఆశలు పెట్టుకోవద్దు. దక్షిణాదికి ఏమైనా ఇవ్వాలనుకుంటే మిత్రపక్షం అధికారంలో ఉన్న ఆంధ్రను పట్టించుకోవచ్చు కానీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ మాత్రం మోదీ ప్రాధాన్యం జాబితాలో ఉండదు. మన వనరులను మనమే సమకూర్చుకోవాలి. మన ఉపాధి అవకాశాలు మనమే చూసుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వ ప్రయత్నాలు కనిపించడం లేదు. తెలంగాణకు రియల్ ఎస్టేట్ బంగారు బాతు గుడ్డు లాంటిది. దానిని చేతులతో చిదిమేయవద్దు.

## హైదరాబాద్‌లో వందల చెరువులు ఆక్రమణకు గురయ్యాయి

కుటుంబాలు ఆరోగ్యంగా జీవించేందుకు ఆ నదిని తీర్చిదిద్దాలనేది ప్రభుత్వం ఆలోచన అని తెలిపారు. కలుషితమైన మూసీ నదిలో జీవించడం ఎవరికి కూడా మంచిది కాదని భట్టి విక్రమార్క అన్నారు.

## అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం

ప్రాంతాలను పూర్తి చేసినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. ఈ యాత్రకు నిర్ణీత రోజులు లేదా కిలోమీటర్ల సంఖ్య లేదన్నారు. ప్రధానంగా మూడు ఉద్దేశాలు నెరవేర్చడం కోసం బీహార్‌లోని ప్రతి మూలకు వెళ్లాలన్నది తన లక్ష్యమని చెప్పారు. మరోవైపు కొత్త పార్టీ ఏర్పాటు తర్వాత కూడా తన పాదయాత్ర ఆగదని ప్రశాంత్ కిషోర్ తెలిపారు. మరో ఏడాది లేదా రెండేళ్ల వరకు ఇది కొనసాగుతుందని స్పష్టం చేశారు. బీహార్ సవాళ్లకు పరిష్కారాలతో రెండో దశ యాత్ర ప్రణాళికను 2025 ఫిబ్రవరి లేదా మార్చిలో వెల్లడిస్తానని అన్నారు.

## బామ్మర్దికేమో అమృతం..! పేదలకు విషమా..!!

అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉల్లంఘించిన మాట నిజం. శోద అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్ల రూపాయాలు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ అని కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీలో ఉన్న నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే.. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు.. రాజీనామా తప్పదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## మన్ కీ బాత్‌లో తెలంగాణ ప్రజలపై ప్రశంసలు కురిపించిన ప్రధాని మోదీ..!

ఈ పిలుపు ఇచ్చారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి, దానికి తల్లి పేరు పెట్టాలని సూచించారు. అలా 'ఏక్ పేడ్ మా కే నామ్' పుట్టింది. దీన్ని అన్ని రాష్ట్రాలూ అమలు చేశాయి. గత బుధవారం నాటికి దేశవ్యాప్తంగా 80 కోట్ల మొక్కలు నాటడం ద్వారా లక్ష్యాన్ని సాధించామని కేంద్ర పర్యావరణ శాఖ తెలిపింది. 'తల్లిని గౌరవిస్తూ తల్లి పేరుతో మొక్కను నాటడం అనేది సెంటిమెంట్‌తో కూడిన అంశం. అందుకే దేశ ప్రజలు బాగా కనెక్టయ్యారు. మొక్కల్లో అమ్మను చూసుకుంటున్నారు. ఈ కారణంగా దేశవ్యాప్తంగా కొత్త మొక్కలు పుట్టాయి. తగ్గిపోతున్న వన సంపద మళ్లీ పెరుగుతోంది.' అని ప్రధాని చెప్పారు. మన పర్యావరణాన్ని కాపాడుకోవాలనే భావన ప్రజల్లో బలంగా ఉందని, అందుకే ఈ ఉద్యమం సూపర్ హిట్ అవుతోందని అన్నారు.

## సామాన్యులకు మేలు జరిగేలా రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖాముఖి

హైదరాబాద్ : రాష్ట్రంలో గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను దుర్వినియోగపరిచిన విధానాన్ని, జరిగిన తప్పులను సరిచేసి రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, బలోపేతం చేసే దిశగా పటిష్టమైన విధానాన్ని రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నామని, ఇప్పటికే ఇందుకు సంబంధించిన కసరత్తు చివరి దశకు చేరుకుందని అన్నారు. శామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో ఆదివారం నాడు 33 జిల్లాల తహశీల్దార్లతో మంత్రి ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలు కాపాడే విషయంలో పేదలకు సహాయం అందించడంలో రెవెన్యూ యంత్రాంగం పనితీరు మరింత మెరుగుపడాలని, మరింత వేగం పెరగాలని అన్నారు. ఒక్క అంగుళం ప్రభుత్వ భూమి కూడా ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సిబ్బంది పూర్తిగా సహకరించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ ఉద్యోగులు మరింత పట్టుదలతో సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు, అభివృద్ధి సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్దిదారులను గుర్తించడం లోను, వారికి సంక్షేమ పథకాలను అందించడంలోను రెవెన్యూ యంత్రాంగం పాత్ర కీలకమైనదని,అందులో తహశీల్దార్ల పాత్ర అతి ముఖ్యమైనదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు రెవెన్యూ శాఖ వారధిగా ఉంటుందని తెలిపారు. ఈ విభాగం సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఆకాంక్షలు నెరవేరి ప్రభుత్వం కోరుకున్న ఫలితాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు కోరుకుంటున్న దిశలో రెవెన్యూ వ్యవస్థ పనిచేస్తుందా లేదా..? అని ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఉద్యోగులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

# రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**- రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 29( ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలంలోని, దూళికట్ట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 108 వ సర్వ సభ్య సమావేశం చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆదివారం రోజున ముఖ్య అతిథిగా హాజరై రైతులకు సొసైటీ సభ్యులకు అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సంఘం సభ్యులు ఎమ్మెల్యే విజయరమణ రావు కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దూళికట్ట మూల చెరువు మత్తడిని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... రైతులకు సహకార సంఘాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడంతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని నిరంతరం సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని అన్నారు. గత ప్రభుత్వం అబద్ధాల పునాదుల మీద పుట్టి ప్రతి మాట అబద్ధాలు చెబుతూ రైతులను నిలువు దోపిడి చేసిందని ఏద్దేవ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ వర్షాకాలం పంటకు సన్న రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తెలిపారు.. రైతుల సంక్షేమం కోసం బాగు కోరేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని బదనాం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండోచైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,జూలపల్లి ప్రాధమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు గండు సంజీవ్ , దూళికట్ట ప్రాధమిక సంఘం డైరెక్టర్లు, అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆటో డ్రైవర్‌ను ఆదుకోండి

**- కుటుంబ సభ్యుల వేడుకోలు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణం చింతలవాడకు చెందిన ఆటో డ్రైవర్ మొహమ్మద్ ఖాజా మోహియోద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడని అతని ఆరోగ్య కర్చులకు దాదాపు 5 లక్షల వరకు ఖర్చవుతుందని, తమ దగ్గర అంత డబ్బు పెట్టే స్తోమత లేదని అతని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త ఆటో నడుపుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించేవాడని, నడుము కింద భాగంలో హిబ్ రిప్లై స్మెంట్ చేయాలని, అప్పుడే అతను నడవగలుగుతాడని డాక్టర్లు వెల్లడించారని, అతని ఆపరేషన్ ఖర్చులకు దాదాపు 5 లక్షల వరకు ఖర్చవుతుందని, దాతలు ఎవరైనా ఉంటే తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఫోన్ పే, గూగుల్ పే ఫోన్ నెంబర్ 9866569257కు దాతలు సహాయం చేయాలని వేడుకున్నారు.

# ముక్కోటి దేవతా స్వరూపమే గోమాత

**- గోవుల రక్షణకు చెర్యలేవి - గోమాత ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది**

**- గోవులను బయట బతుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** ప్రత్యేక్ష దైవంగా పూజించపడే గోవుల సంరక్షణ విషయంలో ఇటు యజమానులు అటు ప్రభుత్వాలు నిర్లక్షంగా వ్యవహారిస్తుండడం గోవుల పాలిట శాపంగా మారింది. గోమాతను ఎంతో పవిత్రంగా భావించే (పూజించే) మన దేశంలో గోవులకు ఈ దుస్థితి నెలకొనడం శోచనీయం. గోవులు రోడ్ల పైన పదుల సంఖ్యలో అన్నమో రామచంద్రా అంటూ పడిగాపులు గాస్తుండడం అందరినీ కలిచి వేస్తుంది. హెూటల్ వద్ద, టీ కొట్టుల వద్ద, ఆసుపత్రుల వద్ద, ప్రయాణ ప్రాంగణాల వద్ద, ఎక్కడ భోజనాలు జరుగుతుంటే అక్కడ అలాగే నడిరోడ్లపై పచార్లు కొడుతూ గోవులు కాలం వెలదీస్తున్నాయి. గోవుల యజమానులు ఉదయం పాలు పితుక్కుని దర్జాగా బయటికి వదిలి పెడుతున్నారు. వాటి సంరక్షణ పై ఎలాంటి బాధ్యత తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. నడీ రోడ్లపై పదుల సంఖ్యలో సేదతీస్తూ వాహనదారుల కు ఆటంకం కలిగిస్తున్నాయి. స్థానిక మున్సిపాలిటీ గ్రామపంచాయతీ వారు గోమాత యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. బజార్ల పై గోవులు కనపడితే వాటిని బంజర్ దొడ్లలకు గాని లేదా గోశాలకు గాని తలిస్తే గో యజమానుల నిర్లక్ష్యాన్ని అరికట్టిన వారవుతారు. కానీ వారు కేవలం నాయకుల ద్వారా మాత్రమే హెచ్చరికలు చేస్తూ కాలం వెళ్లి తీసుకుంటున్నారు. కొందరు మాత్రం గోవులను చేరదీసి వాటికి పౌష్టికాహారాన్ని అందిస్తుండడంతో అవి ఉదయాన్నే యజమాని ఇంటి నుండి సరాసరి వారి ఇంటి వద్దకు వచ్చి పుష్టిగా వారు పెట్టిన పదార్థాలలో ఆరగించి వెళుతున్నాయి. గోవులు ఘోషించిన నాడు మానవుని మొనగాడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. నడిరోడ్లపై సంచరిస్తున్న గోవులను కొందరు దుర్మార్గులు వాటిని చంపుకో తినే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గో వద కేంద్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గోవులు ప్రకృతికి ఒక వరం లాంటివి. సమాజంలో ఉన్న ధనవంతులు, రాజకీయ నాయకులు, చట్టం, న్యాయవ్యవస్థ వారి వారి పరిధిలో గో సంరక్షణపై త్రికరణ శుద్ధితో పనిచేస్తే గోవులు ఎదుర్కొంటున్న ఈ దుస్థితిని పూర్తిగా మార్చి వేయవచ్చని గోమాత ప్రేమికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోసంరక్షణకై ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా అవి కింది స్థాయిలో అమలు కాకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు గో సంరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టి, గోమాత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశించవచ్చు.

# ఆక్యుపంచర్ వెల్ నెస్ క్యాంపులో పాల్గొన్న బండి రమేష్







**కూకట్ పల్లి సెప్టెంబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి గొప్ప ధనవంతులే అయ్యుండనవసరం లేదని, గొప్ప సేవా మనసు ఉంటే చాలని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శ్రీనివాస్ గౌర ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బేగంపేట ప్రకాష్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఫ్రీ ఆక్యుపంచర్ వెల్ నెస్ క్యాంపు నిర్వహించారు. ఇందులో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ తనకున్న దాంట్లో కొంతైనా సమాజ సేవకు వినియోగిస్తున్న శ్రీనివాస్ అభినందనీయులు అన్నారు. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ చదివిన సమయంలోని రమేష్ క్లాస్మేట్స్ ఆయనకు షీల్డ్ అందజేసి, శాలువాతో, పూలమాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, నర్సింగ్ రావు, అరుణ్, పర్వేజ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు**





**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మంథని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగింది ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని స్థానిక సమస్యలైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన వెయ్యి రూపాయల వేతనాన్ని మంథని మున్సిపాలిటీలో అమలు చేయడం లేదని అన్నారు. ఎన్.ఎం.ఆర్ కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలో విలీనం చేయాలని పెండింగ్ లో ఉన్న సబ్బులు నూనెలు చెప్పులతోపాటు బట్టల కూలి డబ్బులు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు రేపు అనగా సెప్టెంబర్ 30న చేపట్టబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, మున్సిపల్ కార్మికులు చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, సింగారపు గట్టయ్య, రాజయ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సూపర్వైజర్ల శిక్షణ తరగతులు



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి గనుల వృత్తి శిక్షణా కేంద్రం (ఎం.వి.టి.సి) లో ఈనెల2నుండి ప్రారంభమైన సింగరేణి ఫ్రంట్ లైన్ సూపర్ వైజర్ల శిక్షణా తరగతులు ఆదివారం తో ముగిసాయి. సింగరేణి యాజమాన్యం రామగుండం రీజియన్ నుండి 40 మంది సూపర్వైజర్లకు రెండు బ్యాచ్లుగా విభజించి శిక్షణ తరగతులు నిర్వహించింది. ఇక శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో రామగుండం రెండవ డివిజన్ ఇంచార్జ్ ఎస్ ఓ టు జిఎం సంతోష్ కుమార్, ఎంవిటీసీ మేనేజర్ మురళీకృష్ణ, శిక్షకులు నాగేల్లి సాంబయ్య, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి

**- అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజిరెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి. అంజిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్క్రాప్ పాలసీ, క్వార్టర్లీ టాక్స్ మాఫీ, సింగిల్ పర్మిట్, లోకల్ కారిలకు ఇన్స్యూరెన్స్ రుసుం తగ్గింపు, 15 ఏళ్లు దాటిన కార్తీక ఫిట్ నెస్ ఫీజు తగ్గింపు, తదితర అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించుకునే వరకు లారీ ఓనర్స్ ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ ఛైర్మన్ రామినేని శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పెద్దపల్లి లారీ ఓనర్స్ అద్యక్షులు షేక్ అబ్దుల్ భారీ, కార్యదర్శి బూత్కూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎండి జహంగీర్, కోశాధికారి ఎండి అఫ్జల్, రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 75 కేజీల బియ్యం అందజేత



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన పొన్నోజు శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తొర్రూరు సర్పంచ్ పెదగాని సోమయ్య బాధిత కుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పేదలకు అండగా ఉంటూ వారికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పేదలకు చేయూతను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ జంజీరాల మనోహర్, లక్ష్మణ్, శోభన్, యశ్వంత్, బ్రహ్మచారి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్‌కు కాలనీవాసులు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి ని రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు ఆదివారం సన్మానించారు. కరీంనగర్ పట్టణంలోని వెంకట్రాంరెడ్డి భవనంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్ ను కాలనీవాసులు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పోగుల వీరారెడ్డి. రామగుండం కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి మల్లారెడ్డి లు కలిసి శాలువా కప్పి సన్మానించారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ట్రినిటీ విద్యార్థి



పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్): పెద్దపల్లి జిల్లాలోని ట్రినిటీ కళాశాలకు చెందిన తూముల నేహా అనే విద్యార్థిని బాల్ బ్యాడ్మింటన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ మేరకు కామారెడ్డి జిల్లాల్లో అక్టోబర్ 4 నుండి 6 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ట్రినిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఓదెలు తెలిపారు.

# సంపాదకీయం

## బుల్డోజర్ సంస్కృతే అసలైన ప్రకృతి వైపరీత్యం

433 సంవత్సరాల క్రితం 1591లో ఒక సుదినాన హైదరాబాద్ నగరానికి పునాది గోల్కొండ ప్రభువు షాహీ చేసిన ప్రార్ధనా వాక్యం హైదరాబాద్ శతాబ్దాలుగా విశ్వనగరంగా అభివృద్ధి వచ్చింది. ఇందిరాగాంధీ 'గరీబీ హటావో' నినాదం అప్పట్లో దేశ ప్రజలను, వారి హృదయాలను చూరగొన్నది. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌గాంధీ ఎత్తుకున్న 'నఫ్రత్ కీ బజార్ మే మహబ్బత్ కా దుకాణ్' కూడా పీడిత ప్రజలను, దళిత బహుజనుల ను, ప్రత్యేకించి మైనారిటీలను ఆకట్టుకుంది. బీజేపీ పాలనలో అభద్రతాభావానికి గురవుతు న్న ప్రజానీకం మెజారిటీ మతతత్వవాదం పేట్రేగిపోతున్న సందర్భంలో అందుకున్న నినాదం సహజంగానే ప్రజలను ఆకర్షించింది. తత్ఫలితంగానే కాంగ్రెస్ తిరిగి కొంతమేరకు పుంజుకోవడమే కాకుండా అనూహ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార పీఠం కైవసం చేసుకున్నది. కానీ, దురదృష్టవశాత్తూ కాంగ్రెస్ సర్కార్ కేవలం కుల సమీకరణాల వచ్చామనే వ్యవహరిస్తూ రాష్ట్రానికి, పేద, మధ్యతరగతి బడుగు జీవులకు ఎనలేని నష్టాన్ని కలిగిస్తున్నది. యూపీ, గుజరాత్, అసోం బీజేపీ పాలిత బుల్డోజర్ పద్ధతులను అవలంబించి అతి తక్కువ కాలంలోనే సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ ఓటు బ్యాంకుగా ఉండిన దళిత, బహుజన, మైనారిటీ వర్గాల తీవ్ర ఆక్రోషాన్ని ఎదుర్కొంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల హైడ్రా ఆపరేషన్లు సంపన్న, సూడో మేధావి వర్గాలకు ఆనందాన్ని కలుగజేస్తుండవచ్చు. కానీ, పేద, మధ్యతరగతి జీవితాలను చేస్తున్నాయి. ఎప్పుడో దశాబ్దాల కిందట పేద ప్రజ లు కట్టుకున్న నగరంలో వర్షాల వల్ల కలిగే ప్రకృతి వైపరీత్యాల ప్రభుత్వం ప్రవర్తిస్తున్న ఉన్నది. కులీన సంపన్నవర్గాలు దశాబ్దాలుగా చేస్తు న్న పర్యావరణ బీభత్సం, ఔటర్ రోడ్డు విధ్వంసం, అర్బనైజేషన్ పేరిట పారిశ్రామికీకరణ, ఫార్మా, ఐటీరంగాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్, పరిసరప్రాంతాల్లో జరిగిన ఏపాటిదో పాలకులు గుర్తించడం చిన్న చిన్న ఉద్యోగాలు, వ్యాపారాలు, ప్రైవేట్ రంగంలో వెట్టిచాకిరీ చేసి జీవితాంతం కష్టపడి సంపాదించుకున్న డబ్బుల ను వెచ్చించి, తల ప్రైవేట్ పేదలు కట్టుకున్న గూళ్లను నేలమట్టం చేయడం ఏ దుకాణో' రాహుల్ గాంధీ చెప్పాలి. పది మిలియన్ సంవత్సరాల కిందట ఏర్పడిన రాతి శిలలను, గుట్టలను రేయింబవళ్లు రియల్ ఎస్టేట్ రంగం చేస్తున్న విధ్వంసం కంటే పేద ప్రజలు కట్టుకున్న ఇరుకు గదుల ప్రకృతి వైపరీత్యం ఎక్కువైందా? మూసీ, ఈసీ, కాగ్నా నదుల జన్మస్థానం వికారాబాద్, అడవుల్లో లో ఫ్రీక్వెన్సీ రాడార్ కోసం లక్షలాది చెట్ల నరికివేత ప్రకృతి విధ్వంసం ముందు చేస్తున్న నష్టం పటాన్‌చెరు, పాశమైలారం, జీడిమెట్ల, బొంతపల్లి తదితర ప్రాం తాల్లో వెలసిన కాలుష్య ప్రకృతి నం ఇళ్లలో బోళ్లు, బొచ్చె లు కడిగి బడుగుజీవుల ప్రకృతి విధ్వంసం భరించరానిదైందా? తెలిసో, తెలియకో అవసరాల రియల్ వ్యాపారుల మోసాలకు, అమాయక జీవనాన్ని విధ్వంసం చేసిప్రజా ప్రభుత్వం చెప్పుకొంటు న్న కాంగ్రెస్ సాధించాలనుకుంటున్నది? షీటర్లు, నేరస్థులు, సంఘ వ్యతిరేక శక్తులను అణచివేయడానికి యూపీ రాష్ట్రానికి పరిమితమైన బుల్డోజర్ సంస్కృతిని వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ అదే పంథాను తెలంగాణ రాష్ట్రంలో పేద, తరగతి ప్రజల మీద కొనసాగించాలనుకోవడమే అసలై న ప్రకృతి వైపరీత్యం. దక్కన్ పీఠభూమి తెలంగాణ రాష్ట్రానికి వాగులు, నాలాలు, గుట్టల పరిరక్షణ పేరిట హైడ్రా చేపట్టిన చర్యలు అపసవ్య దిశలో ఉండటమే ప్రస్తుత భయానక భీతావహ పరిస్థితుల కు కారణమని చెప్పవచ్చు. ఒకవేళ ప్రారంభించాల్సి వస్తే బఫర్‌జోన్ల లో లే అవుట్లు వేసి, ఇండ్లను కట్టి అవసరమైన అనుమతులను సంపాదించి అమాయకప్రజలకు ఎస్టేట్ మీద కదా మొదట చర్యలు తీసుకోవాల్సింది. నాలా కన్వర్షన్, బిల్డింగ్ అనుమతులు ఇచ్చి ఆస్తి పన్నులు, కరెంటు బిల్లులు చేసి నప్రభుత్వం బాధితులకు ఆమోదయోగ్యమై న పునరావాసాలు కల్పించిన రంగంలోకి దిగాల్సింది. ఎలాంటి అనుమతు లు లేని నాలాల మీద వెలసిన అక్రమ కట్టడా లు తొలగించడానికి ముందు ప్రాంతాల్లో ప్రభుత్వమే డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. భవిష్యత్తులో ఎవ్వరికీ 500 పైబడి స్థలంలో నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వకూడదు. ఎందుకంటే, జనాభా పెరుగుతుంది కానీ, భూమి పెరగదనే ప్రాథమిక సూత్రాన్ని మరచిపోకూడదు. వేలాది అపార్టుమెంట్లు, విల్లాలు కడుతున్న రియల్ వ్యాపారులు భవిష్యత్తులో వారి ఇండ్లలో పనిచేయాల్సిన పనివారు, డ్రైవర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు నివాసం ఉండటానికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత కూడా బిల్డర్ల పరిధిలోనే ఉండేలా చట్టం తీసుకురావాలి.

# హరప్పా శోధనకు వందేండ్లు



ప్రపంచ మానవ నాగరికత వికాసాల్లో సింధూ స్థానం 1924, సెప్టెంబర్ 20న 'ది ఇల్లస్ట్రేటెడ్ లండన్ న్యూస్'లో ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ క్టర్ జాన్ మార్షల్ రాసిన సింధూ నాగరికత తెలిసింది. కేఎన్ వాట్స్ తదితర పరిశోధకులు, లుయిగీ పియో టెస్సిటోరి భారతదేశంలో సింధూ నదీ హరప్పా తవ్వకాల తొలి దశలో లభించిన పురావస్తువుల ఆధారంగా సింధూలోయ నాగరికత కాలాన్ని క్రీ.పూ.320 0–క్రీ.పూ.1900ల మధ్యకాలంగా పరిశోధకులు నిర్ణయించారు. ఈ నాగరికతకు మూలాలు బలుచిస్థాన్‌లో ఉన్న మెహర్‌గఢ్‌లో క్రీ.పూ.7000 సంవత్సరాల నాగరికతకు అనిపించాయి. సింధూలోయ తవ్వకాల్లో పెద్ద వీధులతో, రక్షణ ప్రాకారాలతో చక్కని ప్రణాళికతో నిర్మించిన మూతలతో కాలువల వ్యవస్థ, ధాన్యాగారాలు, గిడ్డంగులు, పడవ ఇప్పటికీ చదువని లిపితో, బొమ్మలతో దొరికిన స్టియటైట్‌తో చేసిన 'ముద్రలు' ఆనాటి ప్రజల నాగరిక జీవనం ఎంత ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండేదో చెప్పే సాక్ష్యాలు. హరప్పా నాగరికతగా తొలుత పేర్కొనబడిన ఈ పురానాగరికతలో వెలుగుచూసిన పెద్ద నగరాల్లో మొహెంజొదారో ఒకటి. 1922లో రాఖాల్‌దాస్ బెనర్జీ దీన్ని కనుగొన్నారు. ప్రణాళికాబద్ధమైన పురాతన నగర రో చక్కటి ధార్మిక వాడుకున్న జాడతో ప్రజా జలపంపిణీ పెద్దఎత్తున ధాన్యాగారాల ఆనవాళ్లు లభించడం వల్ల గింజలను వార్షిక వనరు గా భద్రపరిచే భవిష్యప్రణాళిక అర్థమవుతున్న ది. పాలకులకు కూడిన నిర్మిత నగరం, సాధారణ ప్రజలకు చిన్న నగరం నాటి పాలక వ్యవస్థకు నిదర్శనం. మట్టి ఇటుకలతో కట్టిన ఇళ్లు వసారాలతో, స్నానాల గదులతో బయటపడ్డాయి. మురికి కాలువలకు అనుసంధానం చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లు డ్రైనేజీ వ్యవస్థనుతెలియజేస్తున్నాయి. ఇండ్లు కట్టడానికి వాడిన ఘనపు ఇటుకలు 1:2:4 నిష్పత్తిలో చక్కని కొలతలతో ఉన్నాయి. లభించిన ముద్రలు నాటి పటిష్ఠ ఆర్థిక వ్యవస్థకు గుర్తులు. అప్పటి ప్రజలు పాత్రలు, పనిముట్లు చేసినవి. అందువల్లనే నాటి కాంస్యయుగపు నాగరికతగా పేర్కొన్నారు. వీధులు ఎడ్ల బండ్లు తిరిగేంత పెద్దవిగా ఉండేవి. దక్షిణాసియాలోనే విశిష్టమైన సంక్లిష్ట సమాజ తవ్వకాల్లో హరప్పా నాగరితను తొలిదశ (క్రీ.పూ.3300–2600), వికాస దశ (క్రీ.పూ.2600–1900), అనంతర దశ (క్రీ.పూ.1900–1700) అని విభజించారు. ఇటీవలి తవ్వకాల్లో ఘగ్గర్ పరీవాహక ప్రాంతంలో (ఋగ్వేద సరస్వతి నదీ తీరం) భిర్రానా, గిరవద్, ఫర్మానా, రాఖీగఢీల తవ్వకాల వల్ల హరప్పా నాగరికతా కాలంక్రీ.పూ.5500 సంవత్సరాలకు వెళ్లిందని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. ఈ నాగరికత సమాజాల వల్ల ఏర్పడ్డదనే అభిప్రాయం బలపడుతున్నది. స్థిరజీవన మిగులుతో చేసిన వ్యాపారాల కోసం నిర్మించుకున్న పటిష్ఠ నగర వ్యవస్థ, వ్యాపార స్థావరాలు, రేవుల అభివృద్ధి, వస్తు సమృద్ధి, ధాన్య సమృద్ధులకు తార్కాణం. లోహ సంగ్రహణం, లోహ కర్మాగారాలు, లోహ వస్తువుల నైపుణ్యాలు, ప్రామాణికమైన కొలతల పాటింపు, పింగాణీ ద్రవ్య వాడకం, ఇట్లా పలువిధాలా ఈ నాగరికత ప్రపంచ విశిష్ట స్థానాన్ని సాధించింది.

హరప్పా నాగరిక మొహెంజొదారో, హరప్పా, గన్వేరివాలా, రాఖీగఢీ, ధోలవీర ప్రధానమైనవి. గడిచిన పురాశాస్త్రవేత్తలు కాలీబంగన్, ఫర్మానా, రాఖీగఢీ, సనౌలి వంటి ఎన్నో సమాధుల స్థలాలను అన్వేషించారు. ఈ ప్రదేశాల నుంచి సేకరించిన సమాచారం ఇంకా సమగ్రత సంతరించుకోలేదు. 2 వేల చోట్ల ఆర్కియాలాజికల్ సర్వే నిర్వహించారు. సాపేక్షికంగా శ్మశానస్థలాలను పేర్కొన్నారు. పురావేత్తలు, మానవ శాస్త్రవేత్తలు సమాధుల అస్థిపంజర వివరాలు, హరప్పా సమాజాల మానవ గురించి, ల నుంచిప్రజల గురించి రు. ఆహారం, పరిశీలన చేశా రు. వాటిని బట్టి అధికార వికేంద్రీకరణ గల సమాజాలుండేవని అనిపిస్తున్నది. కొన్ని అసాధారణ సమాధుల్లో గాయాలు, వమైన గాయాలు, కుష్టు వంటి వాటిని అస్థిపంజరాల్లో స్కగ్ గుర్తించారు. పరిశీలనలో సాంఘిక, తెలియజేశాయి. రాఖీగఢీ పురావస్తు సముదాయాల సర్వేక్షణ సంస్థ, పూణే దక్కన్ కాలేజీ రాఖీగఢీ మంచి వ్యవసాయ భూములతో కూడుకున్నదని తెలుస్తున్నది. హర ప్పా ఇది తూర్పు ప్రాంత రాజధానిగా ఉండేదని పురా శాస్త్రవేత్తల అభిప్రాయం. ఇక్కడ 11 సమాధులను తవ్వి శాస్త్రవేత్తలు సమాచార సేకరణ చేశారు. వీటిలో సెపల్చరల్ (శవసహిత), నాన్–సెపల్కరల్ (శవరహిత) కనిపించడం విశేషం. వీటి ని హరప్పా ప్రాథమిక, గౌణ, సాం కేతిక ఉప విభాగాలను విశ్లేషించారు. సమాధుల్లో ఇటుకల వాడకం ఇక్కడి ప్రత్యేకత. అక్కడ దొరికిన కర్బన పదార్థాలకు చేసిన అవి క్రీ.పూ. 2273–38 సంవత్సరాలకు చెందినవిగా తేలింది. సింధూ నాగరికతలో సబ్బురాయి ముద్రలలో కొమ్ము జంతువు, జడల ఎద్దు, మూపురమున్నవి, మూపురం లేని ఎద్లున్నాయి. ముద్రల మీది బొమ్మలు ఆనాటి ప్రజల ధార్మికతత్వాన్ని తెలియజేసేవే. కులీనుడో, పూజారో అతని బొమ్మ స్టియొటైట్ (సబ్బురాయి)లో చెక్కింది మొహెంజొదారోలో లభించింది (ఇది కరాచీలో ఉన్న పాకిస్థాన్ జాతీయ మ్యూజియంలో ఉంది). నగ్న నాట్యకన్య కంచు శిల్పమొకటి కూడా దొరికింది. శిలల శిల్పాలు అరుదు. హరప్పా ముద్రల మీద ఇండో యూరోపియన్ భాషా కుటుంబం, సుమేరియ న్, హర్రియన్, ఎలమైట్ భాషలకు చెందినది కాదు. దాదాపు ముద్రలలో 500 లిపి చిహ్నాలున్నాయి. ఈ లిపిని ఎవరూ చదవలేదు. ఈ భాషద్రవిడ కుటుంబానికి చెందినద ని కొందరు పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు, సిం నాగరికతలో ఒకే రకమైన వస్తు సంస్కృతి ఉన్నది. అది విస్తృతమైన సింధూ సాంస్కృతిక సింధూ నాగరికత విశేషాలు ఇటీవల వందేండ్లు పూర్తయ్యాయి. అయినప్పటికీ దానికి సంబంధించిన చాలా అంశాలు అపరిష్కృతంగానే ఉండటం విశేషమే మరి!

## వ్యవసాయ అనుబంధ రంగాలు బలపడాలి

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలి

### ఉపాధిరంగాలుగా బలోపేతం చేయాలి

న్యూఢిల్లీ ): వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారేలా ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన అసవరం ఉందని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పుడు పండుతున్న పంటలకు కూడా సరైన ప్రాసెసింగ్ యూనిట్లు లేవని అంటున్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అంటున్నారు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని అన్నారు. కూలీ కోసం పట్టణాలకు తరలి వెళుతున్న వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల ఆధునిక వ్యవసాయరంగం మారగలదని అన్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇంకా అవి అమల్లోకి రాలేదు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందిం చాలి. ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. వంటనూనెల మిల్లలును దేశీయంగా రూపొదించి, మన నూనెలను మనమే వాడగలిగేలా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న ప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ.. ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సి ఉంది. అందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను పెంచుకోవాల్సి ఉంది.

## దేశం మెచ్చేలా పంచాయితీ వ్యవస్థను తీర్చిదిద్దుదాం

### నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెడదాం

### ఉద్యోగులతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి : దేశం మెచ్చేలా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేలా పని చేస్తానని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గత ప్రభుత్వంలో నాశనం అయిన వ్యవస్థలను గాడిలో పెట్టేలా కలిసికట్టుగా పని చేద్దామని సూచించారు. అయితే ఉద్యోగులు సహకరిస్తేనే ఇది సాధ్యమని అన్నారు. ఉద్యోగులను చిన్నచూపు చూడనని.. వారిని తన కుటుంబ సభ్యులుగా పరిగణిస్తానని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులతో సమావేశం అయ్యారు. ఉద్యోగుల సమస్యలు ఆసాంతం వింటూ... వాటిని నోట్ చేసుకున్నారు. అనంతరం పవన్ మాట్లాడుతూ.. మస్యలను వినేందుకు, వాటిని సాధ్యమైనంత వేగంగా పరిష్కరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. సమస్యలను చెప్పడమే కాదు... ఆమోద యోగ్యమైన పరిష్కార మార్గం సూచించాలని ఉద్యోగు లతో అన్నారు. భారత దేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేద్దామని పిలుపిచ్చారు. ఉద్యోగుల సహకారం, సూచనలు చాలా అవసరమని.. దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషిస్తారని బలంగా విశ్వసిస్తున్నానని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.

## చింతించడం సమస్యకు పరిష్కారం కాదు !



ఆధ్యాత్మికం

తిరుమల :భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలుపరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలనుకొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించుకొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచిపోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే!

# మహాత్మ జ్యోతిబాపూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకై పోరాడుదాం

- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్






**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ స్థాపన 151వ వార్షికోత్సవం సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో "కుల నిర్మూలన సదస్సు" నిర్వహించారు. మహాత్మ జ్యోతిబాపూలే సావిత్రిబాయిల చిత్రపటానికి పూలమేల వేసే నివాళులు అర్పించిన అనంతరం సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదిమ సమాజంలో మనుషులందరూ సమానంగా జీవించారని అన్నారు. భారతదేశంపై ఆర్యుల దండయాత్ర తర్వాత పరిణామ క్రమంలో కులము ఏర్పడదని అన్నారు. మనుషుల మధ్య వివక్షత మంచి విషయం కాదని వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ అమానవీయ విలువలను నేర్పుతోందన్నారు. వృత్తుల ఆధారంగా కులాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. కుల నిర్మూలన పోరాటంలో కార్మికులు, కర్షకులు,యువకులు, విద్యార్థులు మహిళలు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. కుల వివక్షను పాటిస్తున్నటువంటి సిద్ధాంతాలకు వ్యతిరేకంగా నిలబడాలని అన్నారు. వీటికి వ్యతిరేకంగా 1873 సెప్టెంబర్ 24 తారీఖున జ్యోతిరావు పూలే సత్యశోధకు సమాజ్ సంస్థను స్థాపించి పోరాట రూపాన్ని ఎన్నుకొన్నారన్నారు. ప్రజల మధ్య ఐక్యతను సమానత్వ భావనను పెంపొందించడంలో మహాత్మ జ్యోతిబాపూలే పూలే ఆదర్శనీయడని తెలిపారు. స్త్రీలకు చదువు కావాలని పూలే భార్య అయిన సావిత్రికి చదువు నేర్పి మహిళలకు విద్య అందించే విధంగా ముందుకు నడిపారు అన్నారు. పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ ఏర్పడి 151 సంవత్సరాలు గడిచిన సమాజంలో కులం నేటికీ కొనసాగు తుందన్నారు. సమాజ మార్పు కోసం కుల నిర్మూలన కోసం, పోరాడినటువంటి ఎందరో మహానుభావులను ఆదర్శంగా తీసుకొని కార్మిక వర్గం రైతాంగం ముందుకు పోవాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ కుల మత రాజకీయాలతోటి అధికరణ రావాలని చిచ్చులు పెడుతూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారు బాధ్యత విప్లవ సంఘాలకు ఉంది అని అన్నారు విద్యారంగాన్ని మతతత్వతో జోడిస్తూ మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా సిలబస్ రూపొందిస్తున్నారు ప్రజల సమస్యలు పరిష్కరించకుండా గుళ్ళు గోపురాలు జాతర్లంటూ మతం మత్తులోనే పేద ప్రజలు అన్నారు అందరికి విద్య కావాలని కొట్లాడిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి స్ఫూర్తి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకొని అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను రైతులను ప్రజలను నిరుద్యోగులను పట్టించుకోకుండా కొత్త సమస్యలు సృష్టిస్తుంది. ఎప్పటికప్పుడు పాలకులు చేస్తున్న అవినీతి పాలనపైన ప్రజలకు తెలియజేస్తూ ప్రజా ఉద్యమంలో నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎంఎల్ మాస్ లైవ్ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న అధ్యక్షత వహించగా జిల్లా సహా కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు ఆడెపు శంకర్, మార్త రామన్న,, గొల్లపల్లి చంద్రన్న, కోడిపుంజుల లక్ష్మి, పెండ్యాల రమేష్, గూడూరు వైకుంఠం, పివైఎల్ నాయకులు బండి అశోక్ పార్టీ డివిజన్ నాయకులు టీగుట్ల రాములు, పివోడబ్ల్యూ నాయకురాలు మార్త రథక్క, తుల శంకర్, మాటేటి రమేష్, కళాకారులు వేముల లక్ష్మణ్, ఐఎఫ్టియూ నాయకులు రాయమల్లు, నాతోపాటు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారస్వామి ఆశయ లక్ష్యంలో కొనసాగుదాం

ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ





**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** కాలనీలో ఆదివారం ఐఎఫ్టియు నేత, అమరుడు, కామ్రేడ్ కుమారస్వామి 33వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. సింగరేణి రామగుండం రెండవ డివిజన్ కార్యాలయానికి సమీపంలోని స్తూపం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. కృష్ణ స్తూపం వద్ద జెండాను ఎగరవేసి, అమరుడు కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కామ్రేడ్ కుమారస్వామి ఆశయాలను కొనసాగించడమే ఘనమైన నివాళి అన్నారు. బొగ్గు గని కార్మికుల సమస్యలపై ధైర్యంతో పోరాటాలను నడిపిన నిజమైన కమ్యూనిస్టు కార్మిక నేత కుమారస్వామి అని కొనియాడారు. వ్యక్తిగత సుఖ సంతోషాలకు ఏనాడు ప్రాధాన్యత ఇవ్వకుండా, కార్మికొద్యమాలకు మాత్రమే తన జీవితాన్ని అంకితమిచ్చిన మహా గొప్ప కార్మిక నేతన్నారు. ఈ తరహా నికార్సైన కార్మికోధ్యమ నేత నేడు మన మధ్య లేకపోవడం కార్మికోద్య మాలకు తీవ్రమైన లోటన్నారు. నేడు సింగరేణి సంస్థ వ్యాపితంగా ప్రైవేటీకరణ అత్యంత వేగంగా దూసుకొస్తుందన్నారు. కార్మికోద్యమాల్ని అనచడానికి ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని అమలు చేస్తూ, ఏదో ఒక రూపంలో కార్మిక ఉద్యమాలను అణచివేసే కుట్రలకు దిగజారుతుందన్నారు. ఈ అణచివేతలు కార్మికోధ్యమకారులకు కొత్త కాదని గుర్తు చేశారు. సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు కార్మిక వర్గ సమస్యలపై కనీస చిత్తశుద్ధి కరువైందని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా కుదించి, కార్మికులను కార్పొరేట్ శక్తులకు, బడా పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. ఇలాంటి తరుణంలో కామ్రేడ్ కుమార్స్వామిలాంటినాయకులను కోల్పోవడం, కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టమన్నారు. కుమారస్వామి ఆశయ లక్షణకు లక్ష్యం కోసం ప్రభుత్వాలు,యాజమాన్యాలుఅనుసరిస్తున్నకార్మికవ్యతిరేకవిధానాలపైపోరాడాలనిపిలుపునిచ్చారు.అమరుడు కామ్రేడ్ కుమారస్వామి ఆశయాలను కొనసాగించడమే నేడు ఆయనకిస్తున్న నిజమైన నివాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్, జిల్లా అధ్యక్షులు ఈ. నరేష్, నాయకులు ఎస్. మల్లేష్, వి.రాజనర్సుతదితరులు పాల్గొన్నారు.

# వీర్లపల్లిలో పోలీసుల కమ్యూనిటీ ప్రోగ్రాం

- నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు సిఐ ప్రసాద్ రావు





**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వీర్లపల్లి గ్రామంలో ఆదివారం గోదావరిఖని రెండవ పట్టణ పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐజి గోదావరిఖని ఏసిపి ఏం రమేష్ ఆదేశాల మేరకు రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ ప్రసాదరావు ఆధ్వర్యంలో ఉదయం వీర్లపల్లి గ్రామానికి వచ్చిన పోలీసులు మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్? డాగ్స్?ను, నేరాల నియంత్రణ అంశాలపై కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా పోలీసులు గ్రామంలోని ఇండ్లను తనిఖీలు చేసి, గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రజల రక్షణ, భద్రత, పోలీసుల బాధ్యతని, గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే, పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ రాదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితువు పలికారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, లేదా 100 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్ లు, వాట్సాప్ కాల్స్, లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి సూచనలు ఇచ్చారు. గ్రామంలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం పూర్తిగా ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇంకా సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీమ్, దయల్ 100 గురించి ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుందని సీఐ ప్రసాదరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ 2వ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, ఎస్ఐ లు వెంకటేశ్వర్, ఫరీద్, అహ్మదుల్లా, కమాన్ పూర్ ఎస్ ఐ ప్రసాద్, వన్ టౌన్ ఎస్ఐ లు శ్రీనివాస్, భూమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బర్ల శంకరయ్య కుటుంబాన్ని పరామర్శ

- టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేటర్ కమిటీ మెంబర్ శశి భూషణ్ కాచే



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్ తండ్రి కీర్తిశేషులు బర్ల శంకరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందగా టిపిసిసి ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేటర్ కమిటీ మెంబర్ శశి భూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రర్ రావు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వాళ్ల చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాగుభూతి వ్యక్తం చేసిన్నారు. ఈ కార్యక్రమంలో తొగరి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లైయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడిగా ఆకవరం మఠం శివప్రసాద్...

- కార్యదర్శిగా కనపర్తి సత్యం,ఉపాధ్యక్షులుగా కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి..
- కోశాధికారిగా బొల్లి ఐలయ్య..



**చిగురుమామిడి,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నూతన కమిటీని చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ ఎన్నికలు లయన్ డిస్టిక్ గవర్నర్ వెంకటేశ్వరరావు, ఫస్ట్ వైస్ గవర్నర్ సింహరాజు కోదండరాం, సెకండ్ వైస్ గవర్నర్ మోర బద్రేశంల ఆధ్వర్యంలో నూతన క్లబ్ ను ఏర్పాటు చేశారు.అధ్యక్షులుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన ఆకవరం మఠం శివప్రసాద్,కార్యదర్శిగా కనపర్తి సత్యం, ఉపాధ్యక్షులుగా కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భేతి రాజిరెడ్డి, కోశాధికారిగా బొల్లి ఐలయ్య,ఎల్ సి ఐ ఎఫ్ చైర్మన్ గా జంగా వెంకటరమణారెడ్డి,సర్వీస్ కోఆర్డినేటర్ గా ముదిమాణిక్యం గ్రామ చెందిన ఏలేటి రవీందర్ రెడ్డి, మెంబర్షిప్ చైర్మన్ గా కంది తిరుపతి రెడ్డి, సహాయ కార్యదర్శిగా తాటిపల్లి ఈశ్వరయ్య, మార్కెటింగ్ చైర్మన్లు గా గంప చంద్రశేఖర్, పొన్నం శ్రీనివాస్, చిట్టుమల్ల రవీందర్, డైరెక్టర్లుగా చాడ శ్రీధర్ రెడ్డి,చిట్టుమల శ్రీనివాస్,పెసరి రాజేశం, చీల మల్లారెడ్డి, కంది సంపత్, వెంకటమల్లు, ముస్కుల అంజిరెడ్డి, తేరాల అమర్, ఆకవరం సాయి చరణ్, అవునూరి సతీష్ లను ఎన్నుకున్నారు.ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు సమాజ సేవ, విద్య,వైద్యం ఆరోగ్యంకు సంబంధించి హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని ప్రమాణ స్వీకారం చేశారు. చిగురుమామిడి మండలానికి ఒక ఫ్రీజర్,వైకుంఠ రథం ఏర్పాటుకు అధ్యక్షులు, జిల్లా బాధ్యులు కలిసి సమావేశంలో కోరినారు.వెంటనే వాటిని సమకూర్చేందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని క్లబ్బు పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగం సతీష్ రెడ్డి, దొమ్మాట జగన్ రెడ్డి, పొన్నాల లక్ష్మణ్, సుధాకర్ రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్ రావు,గుర్రం శ్రీనివాస్ రెడ్డి,ప్రసాద్, బండ జగదీష్, పెద్ది సుదర్శన్,కరీంనగర్మంచిర్యాల,కోరుట్లక్లబ్‌లబాద్యులుతదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి బలరాం కృష్ణ"కు డాక్టరేట్..

- తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చిన తనయుడు..
- డాక్టరేట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రముఖులు..



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని కేజీ సిరిపురం నిరుపేద దళిత కుటుంబానికి చెందిన కొత్తపల్లి బలరాం కృష్ణకు డాక్టరేట్ లభించింది.. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ని ఆంగ్ల విభాగం వారు "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ " పీహెచ్డీ ) ని ప్రదానం చేశారు . " మంజు కపూర్, అనితా నాయర్ రచించిన నవలలో స్త్రీ పాత్రల అధ్యయనం" పై పరిశోధన చేశారు.. ఈ పరిశోధన ప్రొఫెసర్ "బి. విజయ " పర్యవేక్షణలో జరిగినట్లు బలరామకృష్ణ తెలిపారు..వైరా మండల మారుమూల గ్రామంకు చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు, తిరుమలమ్మ దంపతులకు చదువు అంటే, తమ కుమారులను చదివించాలంటే ఆశా, జిగ్యాస తో తొలినాటి నుండి ఎక్కువే..ఎంతో కష్టపడి కూలినారీ చేసి ఉన్నత చదువులు చదివించారు... బలరామకృష్ణ తన స్వగ్రామమైన కేజీ సిరిపురం గ్రామం నుండి విద్యాభ్యాసం కొనసాగించి నేడు "డాక్టరేట్" సాధించారు.. మరో కుమారుడు కొత్తపల్లి మురళి ప్రస్తుతం వైరా మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లిదండ్రుల మీద ప్రేమ, వారు పడుతున్న కష్టాన్ని గుర్తించి వారి చిరకాల ఆశలను గౌరవిస్తూ తల్లిదండ్రుల కలలను సాకారం చేశారు... బలరాం కృష్ణకు డాక్టరేట్ రావడం పట్ల స్వగ్రామంలోని గ్రామస్తులు స్నేహితులు గురువులు బలరాం కు అభినందనలు వర్షం కురిపిస్తున్నారు..

# అక్టోబర్ 2న కొత్త రాజకీయ పార్టీ ప్రారంభం: ప్రశాంత్ కిషోర్

**పాట్నా:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక ప్రకటన చేశారు. అక్టోబర్ 2న బీహార్‌లో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. పార్టీ పేరు, నాయకత్వంతో సహా అన్ని వివరాలు ఆ రోజు వెల్లడిస్తానని చెప్పారు. 'జన సురాజ్' పేరుతో బీహార్‌లో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్ కిషోర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు. ' అక్టోబరు 2న కొత్త పార్టీ 'జన సూరజ్'తోపాటు నాయకత్వ ప్రకటన గురించి మీరు తెలుసుకుంటారు. నేను నాయకుడిని కాదు. నాయకుడు కావాలని ఎప్పుడూ ఆశించలేదు. అక్టోబర్ 2న ఏర్పాటవుతున్న ఈ పార్టీకి నేనెప్పుడూ నాయకుడిగా ఉండను. ప్రజలు నాయకత్వ పాత్ర పోషించాల్సిన సమయం ఇది' అని అన్నారు.

# ఫోక్ సింగర్ మల్లిక్ తేజ్ పై అత్యాచార కేసు.. బ్లాక్‌మెయిల్ చేశాడంటూ యువతి ఫిర్యాదు..

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** యూట్యూబర్, ఫోక్ సింగర్ మల్లిక్ తేజ్ పై రేప్ కేసు నమోదయ్యింది. మాయ మాటలు చెప్పి తనపై ఆత్యాచారం చేసినట్లు ఓ యువతి ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ సదరు యువతి ఫిర్యాదులో పేర్కొంది. తరచూ ఫోన్ చేసి వేధిస్తూన్నాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో మల్లిక్ తేజ్ పై రేప్ కేసు నమోదు చేశారు. జగిత్యాల జిల్లా పోలీసులు. తనతోపాటు తన కుటుంబ సభ్యులపై దుర్భాషలాడాడని.. తనను వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులో పేర్కొనడంతో అతడిపై కేసు నమోదు చేసిన జగిత్యాల పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మల్లిక్ తేజ్ రైటర్ కమ్ సింగర్. అతడి పాటలకు యూట్యూబ్ లో అత్యధిక వ్యూస్ ఉన్నాయి. యూట్యూబ్ ఛానల్స్ లో ఫోక్ సాంగ్స్ చేస్తున్న యువతిని మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడని.. తనను ఎమోనషల్ బ్లాక్ మెయిల్ చేసి పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ సదరు యువతి ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు జగిత్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా సెలబ్రెటీలపై లైంగిక దాడులకు సంబంధించిన కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఇప్పటికే కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై లైంగిక దాడి ఆరోపణలు రావడంతో అతడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు నార్సింగి పోలీసులు. అలాగే ఫేమస్ యూట్యూబర్ హర్షసాయి పై అత్యాచార ఆరోపణలు చేసింది మరో యువతి. ఇప్పుడు ఫోక్ సింగర్ మల్లిక్ తేజ్ పై కూడా ఇదే తరహా ఆరోపణలు వస్తున్నాయి.

# పేదలను నిలబెట్టే సంస్కృతి కాంగ్రెస్ ది పడగొట్టే సంస్కృతి బిఆర్ఎస్ ది

## - బీఆర్ఎస్ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారు
## - హైడ్రా కూల్చివేతలు మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన



**రామగిరి, (ది క్రైమ్ న్యూస్):** ప్రజలను రెచ్చగొట్టేందుకు కొన్ని అవకాశవాద శక్తులు చాలా కష్టపడుతున్నాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో శ్రీధర్ బాబు ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చెరువులు జలాశయాల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం పరితపిస్తోంది. మూసి అక్రమణాలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రత్యామ్నాయ సదుపాయం కల్పిస్తున్నాం. పేదలకు ఏ రోజు కాంగ్రెస్ అన్యాయం చెయ్యలేదు. చెయ్యదు. ఇళ్ళు కోల్పోయిన వారందరికీ 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం అందజేస్తాం. హైడ్రాతో పేదవారికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. మూసి ఆక్రమాణలో ఉన్న పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. మూసిలో మంచి నీరు ప్రవహించాలని మేం ప్రయత్నం చేస్తున్నాం నందనవనం ప్రాజెక్టు చేపట్టినప్పుడు ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయలేకపోయారు. కానీ మేము ఈరోజు పేదలందరికీ పక్క ఇల్లు ఇస్తున్నాం పేదలను నిలబెట్టే సంస్కృతి కాంగ్రెస్ ది పడగొట్టే సంస్కృతి బిఆర్ఎస్ ది. బీఆర్ఎస్‌ది బుల్డోజర్ పాలసీ మల్లన్న సాగర్ వద్ద బుల్డోజర్లతో పేదల ఇళ్ళను కూల్చారని శ్రీధర్ బాబు విమర్శించారు.మూసి నీ పరిరక్షించుకోవాలనీ మా ప్రభుత్వం భావిస్తుంది.కొందరు తెలిసో... తెలియకనో.. ఇండ్లు కట్టారు .పేదలను పడగొట్టలని ప్రభుత్వం ఎప్పుడు చూడదు.. నిలబెట్టాలన్నదే మా ప్రభుత్వ విధానం రివర్ బెడ్ లో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని అధికారులు కూడా చెప్పారు.మూసి బాధితులకు డబులు బెడ్ రూం లు,సొంత ఇల్లు కళ నెరవేర్చుతాం అందరిని కాపాడుకునే బాధ్యత మాది మా ప్రభుత్వానిది.మూసి లో స్వచ్ఛమైన నీటిని పారించాలని ప్రయత్నం చేస్తున్నాం.మూసి లోకి గోదావరి నీళ్లు తెస్తాం. మూసి పై లింక్ రోడ్లు వేస్తాం మూసి బాధితులను ఆదుకుంటాం.. ఎవరిని విస్మరించం ఎన్జివో ల సలహాలు సూచనలతో ముందుకు వెళు _న్నాం.బీఆర్ఎస్ లో కొందరు నేతలు బూతద్దం లో పెట్టీ చూపెట్టే పనిలో ఉన్నారు. బీఆర్ఎస్ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఏం చేశారు.మీ హయాంలో మల్లారెడ్డి అనే రైతు చితి పెట్టుకుని నిప్పు అంటించుకున్నారు.భూ నిర్వాసితులకు చట్టం అమలు చేయాల్సింది పోయి కొత్త జీవో తెచ్చారు.ప్రాజెక్టులు కడితే మా ఇండ్లు కూడా పోయాయి అని కేసీఆర్..కేటీఆర్ అన్నారు. గతంలో ఇప్పుడేమో ప్రజల్ని ఉసికొలుపుతున్నారు. అధికారులు నోటీసులు ఇచ్చిన తర్వాతనే చర్యలు తీసుకుంటున్నారు. తప్పుడు పెపర్స్ తో అక్రమ నిర్మాణాలు,బిల్డర్స్ పై అనుమతులు ఇచ్చిన అధికారులు పైనా చర్యలు ఉంటాయి.వాటిపై విచారణ జరిపిస్తామని అన్నారు.

# విద్యార్థిని చితికబాదిన ఉపాధ్యాయురాలు

## - చేయి విరిగేలా కొట్టిన వైనం ....
## - ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన.



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి సూర్య మని చేయి విరిగేలా కొట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లు చేతులు విరిగేలా కొట్టడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విషయం తెలుసుకున్న బాల రక్షక ప్రతినిధులు విద్యార్థిని ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేయించి విద్యార్థిపై చేయి చేసుకున్న టీచర్ ను విచారణ చేయడం జరిగిందని తెలిసింది. ఇలా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులు విద్యాబోధన చేసి తీర్చిదిద్దాలి గాని విద్యార్థి చెయ్యి కీళ్లు విరగొట్టేలా కొట్టడం విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలి అంటేనే విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. మహబూబాబాద్ జిల్లాలోనే ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు తీసుకున్న ఉపాధ్యాయురాలు ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి చేతి కీళ్లు విరిగేలా కొట్టడం అట్టి విషయాన్ని తొర్రూర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు గోపియంగా ఉంచడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందేమాతరం ఫౌండేషన్ లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులను ఇంత దారుణంగా కొట్టడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి మోడల్ స్కూల్లో చదువుతూ అక్కడికి వెళ్లి రావడం ఇబ్బందిగా ఉందని తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో ఇటీవలే జాయిన్ అవ్వడం జరిగిందని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయురాలు నోటుబుక్కులు ఎందుకు తీసుకురాలేదు అనే కారణంతో విద్యార్థిపై చేయి చేస్తుందని విద్యార్థి తెలిపాడు. అసలు తొర్రూర్ జడ్పీ హైస్కూల్లో ఏం జరుగుతుంది. గతంలో కూడా విద్యార్థులతో పనులు చేయించడం ఆరో తరగతి విద్యార్థిని ఐదున్నర ఫీట్ల స్టూల్ ను మోపించడం, విద్యార్థులకు బాత్రూం లేక ఇబ్బందులు పడుతున్న తీరును కూడా పలు రకాల సమస్యలను విద్యార్థులతో ఉపాధ్యాయులు ఉండే తీరుపై కూడా పలు వార్తలు పలు పత్రికల్లో ప్రచురించిన కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఉపాధ్యాయులు చిన్నచూపు చూస్తూ ... ఇష్టం వచ్చినట్లు కొట్టడం ఇష్టం వచ్చిన పనులు చేయించడం చీటికిమాటికి విద్యార్థులను టార్గెట్ చేస్తూ బెదిరించడం జరుగుతుందని పలు పత్రికల్లో పలు కథనాలు వచ్చినవి. అయినప్పటికీ కూడా ఆ ఉపాధ్యాయుల తీరు మారకుండా 6,వ తరగతి విద్యార్థి చేతి కీళ్లు విరిగేలా కొట్టి గోప్యంగా ఉంచుతూ హాస్పిటల్ తిప్పుతున్నారు . కనీసం విద్యార్థి తల్లిదండ్రులు కూడా ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా హాస్పిటల్లో చూపిస్తూ ఉండటంలో ఆంతర్యం ఏమిటి... అని తొర్రూర్ జడ్పీ హైస్కూల్ గురించి చర్చనీయాంశంగా మారినది. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ జరిపించి విద్యార్థిపై చేయి చేసుకున్న ఉపాధ్యాయురాలుపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ షురూ

## - శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ లవన్ కుమార్ స్మారకార్థం
## - ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ సహకారంతో..






**జమ్మికుంట సెప్టెంబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం.. ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సహకారంతో హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ టోర్నమెంట్ ను సబ్బని వెంకట్ ప్రారంభించి మాట్లాడారు. లవన్ కుమార్ క్రికెట్ కోచ్ గా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కోచింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. చిన్న వయసులోనే లవన్ అందరికీ దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. చదువులతో పాటు క్రీడలు ముఖ్యమేనని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. సరైన ప్రోత్సాహకం లేక క్రీడల్లో యువకులు రాణించలేకపోతున్నారని చెప్పారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో తన తండ్రి సబ్బని సంపత్ స్మారకార్థం అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూరు, పరకాల నియోజకవర్గాల్లో ఈ టోర్నమెంట్ ఉంటుందని పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలనే తన పిలుపు మేరకు వందల మంది యువకులు సామాజిక సేవలో పాల్గొంటున్నారని వెంకట్ వెల్లడించారు. రాష్ట్రంలోని 60 నియోజకవర్గాల్లో దాదాపు 120 కి పైగా సోషల్ మీడియా గ్రూపులలో నిరంతరం అవసరమైన వారికి రక్తం అందజేయడంలో తన టీం సభ్యులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతీ యువకులు రక్తదానం ఆవశ్యకత తెలుసుకోవాలని, రక్తదానం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పదిమందిని రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా 10 వేలు అందించనున్నారు. పోటీ పరీక్షలకు వ్రాసేవారికి స్టడీ మెటీరియల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం అనంతరం సామాజికవేత్త వెంకట్ హై స్కూల్ గ్రౌండ్ లో గ్రంథాలయ పరిసరాలను, గ్రంథాలయాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమయ్యే యువకులతో మాట్లాడారు. వారికి అవసరం అయ్యే స్టడీ మెటీరియల్ ఉచితంగా 20 సెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతీ యువకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మరోచోట భవనానికి నెలకు అవసరమయ్యే అద్దెను తాను అందిస్తానని పేర్కొన్నారు.

# ఉమ్మడి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘాలచే సుడా చైర్మన్‌కు ఘన సన్మానం...





**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్29(ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి జిల్లా ఆర్ బివిఆర్ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకుని సీతారాంపూర్ లోని రెడ్డి కళ్యాణ మంటపంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి ఘన సన్మానం చేశారు.మొదట నరేందర్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు రాజా బహద్దూర్ వెంకట్ రాంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కోలాటాలు డప్పులు ఒగ్గుడోలు కళాకారులతో ర్యాలీగా రెడ్డి కళ్యాణ మంటపం చేరుకున్నారు.అన్ని రెడ్డి సంఘాల ప్రతినిధులు సుడా చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి బిడ్డలు అన్ని కులాలు మతాల వారితో సత్సంబంధాలు కలిగి ఉంటారని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి ప్రత్యేకంగా తనను సన్మానించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్ బివిఆర్ఆర్ అధ్యక్షులు కార్యవర్గం ఐక్యవేదిక నాయకులు జేఏసి నాయకులు దాదాపు రెండు వేల మంది అన్ని రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.ధ

# అట్టహాసంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె ప్లీనరీ సమావేశాలు..

## - ముఖ్యఅతిథిగా హాజరైన కేరళ గవర్నర్ మొహమ్మద్ ఆరిఫ్ ఖాన్..










**జమ్మికుంట సెప్టెంబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మధుర జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 45వ ప్లీనరీ సమావేశాలకు హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు హజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ గవర్నర్ రాజ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, జర్నలిస్టుల సంక్షేమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆనందం, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతిరెడ్డి, కే బాబురావు ల తో పాటు హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజా ఖాన్, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నేపాల్‌లో వరద బీభత్సం.. 112 మంది మృతి

**ఖాట్మాండు:** నేపాల్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా వరదలకు ఇప్పటివరకు 112 మంది మృతి చెందినట్లు నేపాల్ ప్రభుత్వం తెలిపింది. ఇదే సమయంలో వందల సంఖ్యలో ప్రజలు గాయపడగా దాదాపు 68 గల్లంతు అయినట్టు సమాచారం. నేపాల్‌లో గత కొన్ని రోజులుగా వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా చాలా ప్రాంతాల్లో ఇళ్లు నీట మునిగిపోయాయి. దీంతో అక్కడి జనజీవనం స్తంభించింది. వరద బాధితులను సహాయక దళాలు సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు.. నేపాల్ వరదల ప్రభావం బీహార్‌పై పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి కొన్ని నదులు బీహార్‌లోకి ప్రవహిస్తాయి. ఆ నదులకు వచ్చే ఆకస్మిక వరదలు రాష్ట్రంలోని పలు ప్రాంతాలను ముంచెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ క్రమంలోఅధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇక, నేపాల్‌లో శనివారం రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. 54 సంవత్సరాల తర్వాత కేవలం 24 గంటల సమయంలోనే 323 మిల్లీమీటర్ల వర్షపాతంనమోదైంది. వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడటంతో పలువురు మృతిచెందారు. వరద నీటిలో చిక్కుకున్న వారిని హెలికాప్టర్లు, బోట్ల సాయంలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

# ఎన్నికల సభలో ప్రసంగిస్తూ సొమ్మసిల్లిన ఖర్గే..

**శ్రీనగర్:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల సభలో ప్రసంగిస్తుండగా అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు కళ్లు తిరుగడంతో పడిపోబోయారు. ఖర్గే పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ నేతలు వెంటనే ఆయనను పట్టుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. జమ్ముకశ్మీర్‌లోని కతువాలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్నారు. ఆ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై మండిపడ్డారు. 'ఈ వ్యక్తులు (కేంద్ర ప్రభుత్వం) ఎన్నడూ ఎన్నికలు నిర్వహించాలని కోరుకోలేదు. సుప్రీంకోర్టు ఆదేశం తర్వాతే ఎన్నికలకు సిద్ధమయ్యారు. వారికి ఎన్నికలు అవసరం లేదు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా రిమోట్ కంట్రోల్‌తో ప్రభుత్వాన్ని నిర్వహించాలనుకున్నారు' అని విమర్శించారు. ప్రధాని మోదీ పదేళ్లలో భారతీయ యువతకు ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు. 'పదేళ్లలో మీ శ్రేయస్సును తిరిగి తీసుకురాలేని వ్యక్తిని మీరు నమ్ముతారా? బీజేపీ నేత మీ ముందుకు వస్తే మీ శ్రేయస్సు గురించి అడగండి' అని అన్నారు. కాగా, మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ అస్వస్థతకు గురయ్యారు. బీపీ పడిపోవడంతో ఆయనకు కళ్లు తిరిగాయి. వేదికపై ఉన్న కాంగ్రెస్ నేతలు దీనిని గమనించారు. వెంటనే ఆయన వద్దకు చేరుకుని పట్టుకున్నారు. అయినప్పటికీ ఖర్గే తన ప్రసంగాన్ని కొనసాగించారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించడానికి తాము పోరాడుతామని అన్నారు. 'నాకు 83 ఏళ్లు. నేను అంత త్వరగా చనిపోను, ప్రధాని మోదీని అధికారం నుంచి తొలగించే వరకు నేను బతికే ఉంటాను' అని అన్నారు. అనంతరం కాంగ్రెస్ నేతలు ఖర్గేను ఆయన



# పోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి, ఈడ్చుకెళ్లిన కారు.. గాయాలతో మృతి




**న్యూఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** రాత్రి విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ స్కూటర్‌పై పెట్రోలింగ్ చేశాడు. ఒక మలుపు వద్ద సిగ్నల్ ఇచ్చి మెల్లగా వెళ్లాడు. ఇంతలో వేగంగా వచ్చిన కారు కానిస్టేబుల్ నడుపుతున్న స్కూటర్‌ను ఢీకొట్టింది. కొంతదూరం ఈడ్చుకెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఆ కానిస్టేబుల్ మరణించాడు. కారులో ఉన్న వారు అక్కడి నుంచి పారిపోయారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. కానిస్టేబుల్ సందీప్ నైట్ డ్యూటీలో ఉన్నాడు. ఆ ప్రాంతంలో దోపిడీ కేసులు పెరుగడంతో సివిల్ డ్రెస్‌లో పెట్రోలింగ్ చేస్తున్నాడు. కాగా, ఆదివారం తెల్లవారుజామున 2:15 గంటల సమయంలో నాంగ్లోయ్ పోలీస్ స్టేషన్ నుంచి రైల్వే రోడ్డు వైపు స్కూటర్‌పై కానిస్టేబుల్ సందీప్ వెళ్తున్నాడు. ఒక కారును నిర్లక్ష్యంగా నడపడాన్ని గమనించాడు. ఆ కారును ఆపమని సిగ్నల్ ఇచ్చాడు. అయితే వేగంగా ఓవర్ టేక్ చేసిన ఆ కారు, కానిస్టేబుల్ స్కూటర్‌ను ఢీకొట్టింది. పది మీటర్ల దూరం వరకు ఆ కారు ఈడ్చుకెళ్లింది. అనంతరం కారులోని వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు.మరోవైపు తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ సందీప్‌ను హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్కడ వదిలేసిన కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# జనవరిలో కుంభమేళా..

## 992 ప్రత్యేక రైళ్లను నడపనున్న భారతీయ రైల్వే..!

**న్యూఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** కుంభమేళా కోసం పెద్ద సంఖ్యలో ప్రత్యేక రైళ్లను నడిపేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. కుంభమేళా సందర్భంగా 992 ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు సీనియర్ రైల్వే అధికారి ఒకరు తెలిపారు. వచ్చే ఏడాది జనవరిలో ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా జరుగనున్నది. ప్రత్యేక రైళ్లను నడపడంతో పాటు వివిధ మౌలిక సదుపాయాలు, ప్రయాణికులకు సౌకర్యాల కల్పన కోసం మంత్రిత్వశాఖ రూ.933 కోట్లను సైతం కేటాయించింది. ప్రస్తుతం రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్ డివిజన్, పరిసర ప్రాంతాల్లోనూ రైళ్ల రాకపోకలు సాఫీగా సాగేందుకు రూ.3,700 కోట్లతో రైల్వే ట్రాక్ డబ్లింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జనవరి 12 నుంచి ప్రారంభమయ్యే కుంభమేళా సందర్భంగా భారీ సంఖ్యలో భక్తుల రద్దీని ఎదుర్కొనేందుకు ఏర్పాట్లను సమీక్షించేందుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పాటు రవ్‌నీత్ సింగ్ బిట్టు, వీ సోమన్న సమావేశాలు నిర్వహించారు. సన్నాహాలను పరిశీలించేందుకు ఉత్తర రైల్వే, ఉత్తర మధ్య రైల్వే, ఈశాన్య రైల్వే జోన్లకు చెందిన జనరల్ మేనేజర్లు సహా సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కుంభమేళాకు 30 నుంచి 50కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. వివిధ నగరాల నుంచి ప్రయాగ్‌రాజ్‌కు 6,580 సాధారణ రైళ్లతో



పాటు 992 ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వే మంత్రిత్వ శాఖ యోచిస్తోంది. సీనియర్ రైల్వే అధికారి మాట్లాడుతూ 2019లో జరిగిన కుంభమేళాకు 24 కోట్ల మందికిపైగా ప్రజలు హాజరయ్యారని తెలిపారు. ఆ సమయంలో 5వేల సాధారణ, అదనంగా 694 ప్రత్యేక రైళ్లను నడిపించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రత్యేక రైళ్ల సంఖ్యను 42శాతం పెంచి 992 నడిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇంకా రైళ్లను పెంచాల్సిన అవసరం ఉంటే.. బ్యాకప్ ప్లాన్‌తో సిద్ధంగా ఉన్నామన్నారు. వివిధ ఓవర్ బ్రిడ్జి పనులకు సుమారు రూ.440 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మరో అధికారి తెలిపారు. మిగతా రూ.495కోట్లతో స్టేషన్‌లకు వెళ్లే రోడ్ల మరమ్మతులు, ప్లాట్‌ఫారమ్‌లు, చుట్టుపక్కల సీసీ కెమెరాల ఏర్పాటు, స్టేషన్లలో వెయిటింగ్ హాల్స్‌తో పాటు ప్రయాణికుల కోసం అదనపు వసతి యూనిట్లు, వైద్య సదుపాయాలు తదితర కార్యకలాపాల కోసం వెచ్చించనున్నట్లు తెలిపారు. వారణాసి-ఝూన్సీల మధ్య రైల్వే లైన్ల డబ్లింగ్ పూర్తయ్యిందని.. ప్రయాగ్‌రాజ్-రాంబాగ్-ఝూన్సీ, జంఘై-ఫఫమౌ లైన్లు కుంభమేళాకు ముందే సిద్ధం చేస్తామని అధికారులు వివరించారు.

# ఆర్జీ కర్ హాస్పిటల్‌లోనే..

## హత్యాచార ట్రైనీ డాక్టర్ శవపరీక్ష




**కోల్‌కతా:(ది క్రైమ్ న్యూస్):** దేశ వ్యాప్తంగా కలకలం రేపిన కోల్‌కతా హత్యాచార బాధితురాలైన ట్రైనీ డాక్టర్ శవపరీక్షను ఆర్జీ కర్ హాస్పిటల్‌లోనే నిర్వహించారు. అక్కడి డాక్టర్లు, మృతురాలి తండ్రి డిమాండ్ మేరకు ఆమె విధులు నిర్వహించిన మెడికల్ కాలేజీలోనే పోస్ట్‌మార్టం జరిగిందని పోలీస్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారంతోపాటు హత్య జరిగింది. సంచలనం రేపిన ఈ కేసుపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నది. కాగా, బాధిత జూనియర్ డాక్టర్ మృతదేహానికి ఆర్జీ కర్ హాస్పిటల్‌లో ఎందుకు పోస్ట్‌మార్టం నిర్వహించారన్న దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. నిష్పక్షపాతంగా ఉండేందుకు మరో హాస్పిటల్‌లో పోస్ట్‌మార్టం ఎందుకు నిర్వహించలేదని కొందరు జూనియర్ డాక్టర్లు ప్రశ్నించారు. సాక్ష్యాలను తారుమారు చేసేందుకే అరెస్టైన మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ప్రభావంతో బాధితురాలి సొంత మెడికల్ కాలేజీలోనే పోస్టుమార్టం నిర్వహించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. మరోవైపు ఈ ఆరోపణలను ఖండించే పత్రాలను సీబీఐ సంపాదించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పోస్ట్‌మార్టానికి ముందు జూనియర్ డాక్టర్లు, బాధితురాలి తండ్రి ఐదు డిమాండ్లు చేశారు. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పర్యవేక్షణలో, మహిళా డాక్టర్ల సమక్షంలో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలోనే పోస్టుమార్టం నిర్వహించాలని, వీడియో రికార్డ్ చేయాలని కోరారు. లిఖితపూర్వక డిమాండ్లను ఆగస్టు 9న అప్పటి ప్రిన్సిపాల్‌కు సమర్పించారు. బాధితురాలి తండ్రి, మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు వైద్యులు దీనిపై సంతకం చేశారు. అవుట్‌పోస్ట్ పోలీసుల ద్వారా డీసీపీకి ఈ లేఖను పంపారు. కాగా, నిరసన చేసిన వైద్యుల డిమాండ్ల మేరకు ఆర్జీ కర్ హాస్పిటల్‌లోనే ట్రైనీ డాక్టర్ మృతదేహానికి శవపరీక్ష జరిగిందని కోల్‌కతా పోలీస్ ఉన్నతాధికారి ధృవీకరించారు. ఈ ప్రక్రియను వీడియో రికార్డ్ చేయడంతోపాటు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పర్యవేక్షించినట్లు తెలిపారు. అయినప్పటికీ పోస్టుమార్టం ప్రక్రియలో చిత్తశుద్ధిని కొందరు జూనియర్ డాక్టర్లు ప్రశ్నించడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అలాగే ఈ లెటర్ బయటకు రావడంతో జూనియర్ వైద్యుల తీరుపై టీఎంసీ నేతలు కూడా అనుమానం వ్యక్తం చేశారు.

# దివ్యాంగ పిల్లల సమస్యలపై న్యాయ వ్యవస్థ దృష్టి పెట్టాలి : సీజేఐ డీవై చంద్రచూడ్



పోలీస్‌స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ మొత్తం దివ్యాంగ పిల్లల సమస్యలను అర్థం చేసుకోవడం, పరిష్కారంపై దృష్టి సారించాలని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు. చైల్డ్ ప్రొటెక్షన్‌పై తొమ్మిదో జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో సీజేఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు శారీరక సవాళ్లతో పాటు, సమాజంలో ప్రబలంగా ఉన్న పక్షపాతం, మూస పద్ధతులు, అపోహలను ఎదుర్కోవాల్సి ఉందన్నారు. దివ్యాంగ పిల్ల సమస్యలను న్యాయవ్యవస్థ అర్థం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ల నుంచి కోర్టుల వరకు న్యాయ వ్యవస్థ ఈ పిల్లల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించేలా చూడాలన్నారు. సమస్యల పరిష్కారానికి 'రెస్టొరేటివ్ జస్టిస్ విధానం' ప్రవేశపెట్టడం ఓ మార్గమన్నారు. న్యాయ సమస్యలను ఎదుర్కొంటున్న పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వడం, చదువు చెప్పడం, వృత్తి శిక్షణ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని జువెనల్ జస్టిస్ చట్టం చెబుతుందన్నారు. దివ్యాంగ పిల్లలు అభివృద్ధి కోసం ఆయా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగ పిల్లల గురించి మాట్లాడే సమయంలో ఇంటర్ సెక్షనాలిటీ భావనను తోసిపుచ్చలేమన్నారు. లింగం, కులం, జాతి, సామాజిక ఆర్థిక హోదావంటి గుర్తింపునకు వైకల్యం అడ్డుగీత గీస్తుంన్న ఆయన.. దాంతో దివ్యాంగ పిల్లలు మరింత వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ పరిణామాలు భవిష్యత్‌లో భయంకరమైన ప్రభావం చూపుతుందని.. ఈ క్రమంలో వారి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వ్యవస్థలు ఆ బాలలకు సాధికారత కల్పించేలా ఉండాలని జస్టిస్ డీవై చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. అవసరాలను చాలా సందర్భాల్లో వ్యక్తిగత అవసరాలుగానే చూస్తున్నామన్న ఆయన.. సామాజిక బాధ్యతగా చూడడం లేదన్నారు. వ్యవస్థలు వారి అవసరాలను తీర్చలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగ పిల్లలకు అదనపు రక్షణ లభించేలా రాష్ట్రాలు చూడాలన్నారు. యూనిసెఫ్ ఇండియా సహకారంతో సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఈ జాతీయ వార్షిక స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సదస్సు జరిగింది.

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాజీనామా చేయాలి

## కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ డిమాండ్

**న్యూఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సర్వోన్నత న్యాయస్థానం తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. బాండ్ల పేరుతో స్కామ్ జరిగిందన్న ఆరోపణలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాపై కేసు నమోదైంది. ఈ క్రమంలో అధికార పార్టీపై కాంగ్రెస్ మరోసారి విరుచుకుపడింది. ప్రజాస్వామ్యాన్ని నిర్వీరం చేసినందుకు ఆర్థిక మంత్రి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిట్ ద్వారా మొత్తం ఎలక్టోరల్ బాండ్ స్కీమ్‌పై విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా డబ్బు వసూలు చేసేందుకు నాలుగు పద్ధతులను బీజేపీ ఉపయోగిస్తోందని కాంగ్రెస్ నేతలు అభిషేక్ సింఘ్వీ ఆరోపించారు. గతేడాది కాలంలో మీడియా ఎలక్టోరల్ బాండ్లపై అనేక కథనాలు, పేర్లను ప్రచురించాయని తెలిపారు. చాలా కేసుల్లో మొదటి దర్యాప్తు సంస్థలు కంపెనీలపై దాడులు చేశాయని.. ఆ తర్వాత ఆయా కంపెనీలు చాలా ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేశాయన్నారు. బాండ్ల కొనుగోలు తర్వాత కేసుల దర్యాప్తు వేగం మందగించినట్లు కనిపించిందని ఆరోపించారు. రూ.100కోట్ల మూలధనం లేని కంపెనీలు రూ.500కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయడం చూశామన్నారు. ఎలక్టోరల్ బాండ్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే నాలుగో అంశం సింఘ్వీ అన్నారు. ఏదైనా కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనే నిబంధన ఉందని.. కేసు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించిందన్నారు. ఇదిలా ఉండగా.. శనివారం బెంగళూరు కోర్టు ఆదేశాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల విషయంలో నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురిపై కేసు నమోదైంది. ఈడీ అధికారులు, రాష్ట్ర, జాతీయ స్థాయి బీజేపీ నేతల పేర్లు సైతం ఉన్నారు. ఈ 384, 120బీ, 34 కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో కర్ణాటక బీజేపీ చీఫ్ బీవై విజయేంద్ర, ఆ పార్టీ నేత నళిన్ కుమార్ కటీల్ పేర్లు ఉన్నాయి. ఎలక్టోరల్ బాండ్ల ముసుగులో దోపిడీకి పాల్పడ్డారని, రూ.8వేలకోట్లకుపైగా వసూలు చేశారని జనాధికార సంఘర్ష్ పరిషత్ కో చైర్మన్ ఆదర్శ్ ఆర్ అయ్యర్ ఫిర్యాదు చేశారు. ఈడీ అధికారుల మద్దతుతోనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రయోజనాల కోసం వేలకోట్లు దోపిడీ చేసినట్లు ఆయన ఆరోపించారు.



# 'కుంభమేళాలో భారీగా గంజాయి సేవిస్తారు'.. గంజాయిని చట్టబద్ధం చేయాలన్న ఎంపీపై కేసు



**లక్నో:** ఒక ఎంపీ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. కుంభమేళాలో భారీగా గంజాయి సేవిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయిని చట్టబద్ధం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆ ఎంపీపై కేసు నమోదైంది. ఉత్తరప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని ప్రధాన ప్రతిపక్షమైన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన ఘాజీపూర్ ఎంపీ అఫ్జల్ అన్సారీ ఇటీవల మీడియాతో మాట్లాడారు. కుంభమేళాలో పెద్ద మొత్తంలో గంజాయి సేవిస్తారని తెలిపారు. గంజాయితో నిండిన గూడ్స్ రైలు మొత్తం కూడా కుంభమేళాకు సరిపోదని ఎద్దేవా చేశారు. మతపరమైన కార్యక్రమాలు, పండుగల సమయాల్లో గంజాయిని 'ప్రసాదం'గాను వినియోగిస్తారని అన్నారు. ఈ నేపథ్యంలో గంజాయిని చట్టబద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, ఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీ వ్యాఖ్యలపై సాధువులు, హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. ఈ నేపథ్యంలో ఘాజీపూర్ పోలీసులు స్పందించారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) లోని సంబంధిత సెక్షన్ల కింద ఎస్పీ ఎంపీ అఫ్జల్ అన్సారీపై కేసు నమోదు చేశారు.

# నేడు డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమాణం..!

**తమిళనాడు:** తమిళనాడు కేబినెట్ పునర్వ్యవస్థీకరణ సోమవారం జరుగనున్నది. అందరూ ఊహించిన విధంగానే డీఎంకే అధినేత స్టాలిన్ తన తనయుడు ఉదయనిధికి డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటికే మంత్రివర్గం కూర్పుపై స్టాలిన్ గవర్నర్‌కు లేఖ రాశారు. కేబినెట్‌లోని ముగ్గురు మంత్రులను పక్కనపెట్టారు. వారి స్థానంలో నలుగురిని మంత్రులుగా తీసుకోనున్నారు. ఇందులో ఇద్దరు కొత్త ముఖాలకు చోటు కల్పించారు. డిప్యూటీ సీఎంగా ఉదయనిధి స్టాలిన్ ప్రమాణం స్వీకారం చేయనున్నారు. మంత్రులుగా ఉన్న సెంజీ మస్తాన్, మనో తంగరాజ్, రామచంద్రన్‌లను తొలగించగా.. చెహియాన్, రాజేంద్రన్‌కు కొత్తగా బాధ్యతలు అప్పగించనున్నారు. సెంథిల్ బాలాజీ, నాజర్‌లకు మళ్లీ కేబినెట్ బెర్తులు కట్టబెట్టారు. అటవీశాఖను విద్యాశాఖ నుంచి పొన్ముడికి అప్పగించారు. పర్యావరణ మంత్రి మెయ్యనాథ్‌కు సంక్షేమశాఖను అప్పగించారు. ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న పొన్ముడికి అటవీశాఖను అప్పగించారు. సంక్షేమశాఖ



మంత్రిగా ఉన్న రాజకన్నపన్‌కు డెయిరీశాఖ, అటవీశాఖ మంత్రి మతివేందన్‌కు ఆది ద్రవిడ సంక్షేమశాఖలను కేటాయిస్తూ నిర్ణయించారు. ద్రావిడ సంక్షేమశాఖ మంత్రిగా కొనసాగుతున్న కయల్విజికి మానవనరుల బాధ్యతలను ఇచ్చారు. స్టాలిన్ ప్రస్తుత కేబినెట్‌లో మంత్రిగా కొనసాగుతున్నారు. స్టాలిన్ కొత్తగా పంచాయతీ సమావేశాలను విజయవంతంగా అమలు చేశారు. 2019లో స్టాలిన్ ఉదయనిధిని యూత్ సెక్రెటరీ బాధ్యతలు అప్పగించారు. ఆ సమయంలో రాష్ట్రంలో అన్నాడీఎంకే పార్టీ అధికారంలో ఉన్నది. స్టాలిన్ ప్రజాసేవలో చురుగ్గా పాల్గొన్నారు. వివిధ నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ఉదయనిధి పోటీ చేశారు. తిరువల్లికేణి–చేపాక్కం నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. ఆ సమయంలో ఉదయనిధి మంత్రివర్గంలో అవకాశం దక్కలేదు. 2022లో కేబినెట్ విస్తరణలో మంత్రి పదవిని కేటాయించారు. యువజన సంక్షేమం, క్రీడాశాఖల బాధ్యతల అప్పగించారు. గతకొంతకాలంగా డిప్యూటీ సీఎంగా ప్రమోట్ చేసే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. ఊహించిన విధంగానే స్టాలిన్ తన తనయుడికి డిప్యూటీ సీఎంగా నియమించారు. సోమవారం జరిగే కార్యక్రమంలో గవర్నర్ ప్రమాణం చేయించనున్నారు.

# చంద్రబాబు పొలిటికల్ జాదు : గుడివాడ

**విశాఖపట్నం,(ది క్రైమ్ న్యూస్):** సీఎం చంద్రబాబు పొలిటికల్ జాదు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సృష్టించడంలో చంద్రబాబు ఆరితేరారు'అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఆదివారం విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతి ప్రతిష్టను సీఎం చంద్రబాబు దెబ్బ తీశారు. తిరుపతి లడ్డుపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలి. రాష్ట్రానికి కుల రాజకీయాన్ని పరిచయం చేసింది చంద్రబాబు. నేడు కొత్తగా మత రాజకీయానికి పునాదులు చేశారు. మతాలు మధ్య చిచ్చు పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు తిరుపతి లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత 35 మంది కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నాడు. పెద్ద ఎత్తున ప్రభుత్వ ప్రైవేట్ ఆస్తులను ద్వసం చేశారు. కలుషిత ఆహారం తిని చిన్న పిల్లలు చనిపోయారు. విజయవాడ వరద సహాయక చర్యల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ దిశగా అడుగులు వేస్తుంది. స్టీల్ ప్లాంట్‌లో 4000 మంది కాంట్రాక్ ఉద్యోగులను తీసేసారు. స్టీల్ ప్లాంట్ కోసం కూటమి నేతల రాజీనామాలు అవసరం లేదు. ఎన్డీయే ప్రభుత్వం టీడీపీ బలంతోనే నడుస్తుంది. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ అపక పోతే మద్దతు ఉపసంహరిస్తామని చెప్పండి. వీటన్నిటినీ నుంచి ప్రజల దృష్టి మార్చడం కోసం తిరుపతి లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చారు. కల్తీ నెయ్యి వాడ లేదని ఈవో చెప్పారు. జూలై నాలుగో తేదీన వచ్చిన ట్యాంకర్లు వెనక్కి పంపమని ఈవో చెప్పారు. చంద్రబాబు తప్పు చేశాడు కాబట్టే సీబీఐ విచారణ జరిపించ లేదు. చంద్రబాబు సీబీఐ విచారణ జరిపించాలని ప్రధానికి లేఖ రాయాలి. తిరుపతి మీద మీకు అంత భక్తి ఉంటే తిరుపతి జిల్లాకు ఎక్కువ మద్యం షాపులు కేటాయించారు. తిరుపతి పవిత్రత గురించి మాట్లాడే చంద్రబాబు 264 షాపులు కేటాయించారు. కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయని టీడీపీ గెజిట్ ఈనాడు



పేపర్‌లో రాశారు. గతంలో జేబు నిండా డబ్బులు పట్టుకెళ్తే సంచి నిండా కూరగాయలు వచ్చేవి. నేడు సంచి నిండా డబ్బులు పట్టుకెళ్తె జేబు నిండా కూరగాయలు వస్తున్నాయి. చంద్రబాబు ఒక పొలిటికల్ జాదు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్టు సృష్టించడంలో చంద్రబాబు ఆరితేరాడు. అపవిత్రమైన టీడీపీ ప్రభుత్వం కోసం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారని నేను అనుకుంటున్నాను. చంద్రబాబు వేసిన సిట్ మీద మాకు నమ్మకం లేదు అని గుడివాడ అమర్నాథ్ అన్నారు.

# ఏపీలో రౌడీ రాజ్యం నడుస్తోంది



**విశాఖపట్నం,(ది క్రైమ్ న్యూస్):** వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద బురద జల్లాలని చూస్తే.. ఆ బురద మీ మీదే పడుతుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు. రాష్ట్రంలో కూటమి నేతల అరాచకాలపై ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం గాలి కొదిలేసింది. రాజకీయ దుర్భుద్ధితో ఏపీలో రాక్షస రాజ్యం నడుస్తోంది. టీటీడీ లడ్డూ ప్రసాదాన్ని చంద్రబాబు ప్రభుత్వం రాజకీయాలకు వాడుకుంటుంది. లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రజలను గందరగోళంలోకి నెట్టేసింది. నెయ్యి ట్యాంకర్లు ఎప్పుడొచ్చాయి. ఎప్పుడు తిప్పి పంపించారో డేటాతో సహా చెప్పాం. ఈవో ఒకలా, చంద్రబాబు మరోలా మాట్లాడుతున్నారు. ఏపీలో రౌడీరాజ్యం నడుస్తోంది. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు రౌడీల్లా మారారు. పోలీసులు ఎమ్మెల్యేల కనుసన్నల్లో నడుస్తున్నారు. ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి వెళితే వారిపైనే కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆ ప్రాంతాన్ని దోచుకుతింటున్నారు. సొంత పార్టీ వాళ్లే టీడీపీ ఆఫీస్‌కు వెళ్లి కొలికపూడిపై ఫిర్యాదు చేశారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రభుత్వ వైద్యుడిపై దాడి చేసి బూతులు తిట్టారు. డిప్యూటీ సీఎం పవన్ ఎందుకు మౌనంగా ఉన్నారు..ప్రజలకు సమాధానం ఏం చెబుతారు. ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు అంబేద్కర్ బ్యానర్‌ను చించేసి అవమానించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తన దగ్గర ఓ రెడ్ బుక్ ఉందని బెదిరిస్తున్నారు. కూటమి ఎమ్మెల్యేలను గెలిపించింది ఇందుకేనా? అని ప్రశ్నించారు. వరద బాధితులకు సాయం చేయాల్సింది పోయి వారినే బెదిరిస్తున్నారు. వరద బాధితులపై లాఠీఛార్జి చేయడమేంటి. సాయం అడిగినందుకు చెట్టుకు కట్టేసి కొట్టడమేంటి. విజయవాడ మునిగిపోతే నిర్లక్ష్యంగా ఎన్యుమరేషన్ చేశారు. ఎన్యుమరేషన్ సరిగా చేయాలని మేం స్వయంగా కలెక్టర్‌ను కలిసి కోరాం. కానీ మా విజ్ఞప్తులను పట్టించుకోలేదు. లడ్డూ వివాదంపై సిట్ వల్ల ఏం ఉపయోగం. సిట్ చంద్రబాబుకు బీ టీమ్ వంటిది. మమ్మల్ని దోషులుగా నిలబెట్టాలని ప్రయత్నించి...ప్రభుత్వమే ప్రజల ముందు దోషిగా నిలబడింది.రాజకీయాల కోసమే లడ్డూ అంశాన్ని చంద్రబాబు వాడుకున్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే లడ్డూ వివాదం పై సీబీఐ విచారణ జరిపించాలి. సుప్రీంకోర్టు పై మాకు అచెంచలమైన విశ్వాసం ఉంది. మా హయాంలో ఏ తప్పూ జరగలేదని..మేం గుండెల మీద చేయి వేసుకుని చెబుతున్నాం. వైఎస్ జగన్ మీద బురద జల్లాలని చూస్తే..ఆ బురద మీపైనే పడింది. వైఎస్ జగన్ జగన్ ఐదేళ్లలో హిందూత్వాన్ని కాపాడారని గుర్తు చేశారు. కూటమి వందరోజుల పాలనలో అరాచకం..రౌడీయిజం.. ఘోరాలకు అడ్డేలేకుండా పోయింది. రౌడీ ఎమ్మెల్యేల అరాచకాలపై చర్యలు తీసుకోకపోతే వైఎస్సార్‌సీపీ ఉద్యమిస్తుందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్పష్టం చేశారు.

# తిరుమల శ్రీవారి సేవలో సీజేఐ

**తిరుమల (ది క్రైమ్ న్యూస్):** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దర్శించుకున్నారు. అదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహా ద్వారం వద్దకు చేరుకున్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్‌కు ఆలయ అధికారులు, అర్చకులు ఇస్తికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ధ్వజ స్తంభాన్ని స్పృశించి.. ఆలయ ప్రవేశం చేశారు. దర్శన అనంతరం ఆలయ విశిష్టతను జస్టిస్ చంద్రచూడ్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వివరించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు జస్టిస్ చంద్రచూడ్‌కు వేదశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

## చంద్రబాబు దీనికన్నా వేరే సాక్ష్యం కావాలా?.. లడ్డూ వివాదంపై వైఎస్ జగన్



**తాడేపల్లి (ది క్రైమ్ న్యూస్):** సత్యమేవ జయతే అంటూ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. లడ్డూ ప్రసాదంపై మాట మార్చిన ఈవో, చంద్రబాబుపై ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ వీడియోలు పోస్ట్ చేశారు. దీని అర్థం ఏంటి చంద్రబాబు? దీని కన్నా వేరే సాక్ష్యం కావాలా? అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. కాగా, సెప్టెంబర్ 18వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.తిరుమల లడ్డూలో'యానిమల్ ఫ్యాట్ కలిసిందంటూ కొత్త వివాదానికి తెరలేపారు. "భక్తులకు పెట్టే ప్రసాదం అపవిత్రం చేసే విధంగా ఉంది, ఓసారి బాధేస్తుంది నాసిరకమైన ఇంగ్రిడియంట్స్ కాకుండా యానిమల్ ఫ్యాట్ కూడా వాడారు"అని చంద్రబాబు అసత్యాలు వల్లివేశారు. సెప్టెంబర్ 22వ తేదీన చంద్రబాబు మరోసారి మాట్లాడుతూ.. తిరుమలకు నాలుగు నెయ్యి ట్యాంకర్లు వచ్చాయని, దానిని వాడారని చంద్రబాబు మళ్లీ అబద్ధాలను నిజం చేసే ప్రయత్నం చేశారు. టీటీడీ ఈవో శ్యామలరావు ఆ ట్యాంకర్లను వాడలేదని , వెనక్కి పంపామని చెబితే, ఏకంగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు.. ఆ నెయ్యి వాడారంటూ అసత్యపు ప్రచారానికి దిగారు. ఇదే విషయాన్ని వైఎస్ జగన్ 'ఎక్స్' వేదికగా వీడియోలు పోస్ట్ చేసి చంద్రబాబు అసత్యపు ప్రచారాన్ని మరోసారి ఎండగట్టే యత్నం చేశారు.

# అరాచకాలకు అడ్డాగా ఏపీ: మేరుగ నాగార్జున

**తాడేపల్లి (ది క్రైమ్ న్యూస్):** కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అరాచకాలకు అడ్డాగా మారిందని,దగ్గరుండి మరీ కూటమి నేతలే దాడులు చేయిస్తున్నారని మాజీ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం(సెప్టెంబర్29) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మేరుగ మాట్లాడారు. 'పోలీసులు కూడా దాడి చేసే వారికే సలాం కొడుతున్నారు.ఏపీలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.కూటమి ఎమ్మెల్యేలు రౌడీల్లాగా వ్యవహరిస్తున్నారు.ఇళ్లకు వెళ్లి జనాల చొక్కాలు పట్టుకుని బయటకు లాగుతున్నారు.అడ్డగోలుగా దాడులు చేస్తున్నారు.చంద్రబాబు వైఖరి వల్లే ఇన్ని దారుణాలు జరుగుతున్నాయి.ఈ దాడులను ఆపాలని ఏనాడూ చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదు? జగన్ సీఎంగా ఉన్నప్పుడు మా ఎమ్మెల్యేలు తప్పుదారిలో నడిస్తే చర్యలు తీసుకున్నారు.చంద్రబాబు హయాంలో ప్రత్యర్థులు కదిలినా మెదిలినా కేసులు పెడుతున్నారు. మక్కెలు విరగ్గొడతానంటూ ఏకంగా సీఎం చంద్రబాబే మాట్లాడటం దేనికి సంకేతం?మూడు నెలల్లోనే ఇంతటి దారుణాలకు ఎవరు బాధ్యులు?ఎమ్మెల్యేలు దాడులు చేయటానికి చంద్రబాబు లైసెన్సులు ఇచ్చేశారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికిపూడి వ్యవహారశైలికి నిరసనగా సొంత పార్టీ వారే ధర్నాలు చేశారు.తనను వ్యతిరేకించే వారిని ఇంటికొచ్చి కొడతానంటున్న కొలికిపూడిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు?కాకినాడలో ప్రొఫెసర్ మీద ఎమ్మెల్యే నానాజీ దాడి చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు?ఇంకో ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఏకంగా అంబేద్కర్ ఫ్లెక్సీనే తొలిగిస్తే ఏం చర్యలు తీసుకున్నారు? అఖిలప్రియ దాడులకు పాల్పడితే ఏం చేశారు?కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి వాల్మీకి కులస్తులపై దాడి చేస్తే ఏం చర్యలు తీసుకున్నారు?ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అరాచకాలపై ఏం చర్యలు తీసుకున్నారు?ఇన్ని దారుణాలు మీ ఎమ్మెల్యేలే చేస్తుంటే చంద్రబాబు ఏం చేస్తున్నట్టు?ఇవే పరిస్థితులు కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం'అని మేరుగ హెచ్చరించారు.

## అతివాద నేత ప్రకాశ్ కారత్‌కు

# సీపీఎం పగ్గాలు..!



**న్యూఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** అతి వాద నేత ప్రకాశ్ కారత్‌కు సీపీఎం పగ్గాలు తిగిరి అప్పగించినట్లు తెలుస్తున్నది. ఇటీవల సీపీఎం ప్రధాన కార్యదర్శిగా సీతారాం ఏచూరి అనారోగ్యంతో మరణించడంతో ఆ పదవికి నేతను ఎన్నుకోవాల్సి వచ్చింది. సాధారణంగా సీపీఎంలో మూడేండ్లకోసారి జరిగే పార్టీ జాతీయ మహాసభలో ప్రధాన కార్యదర్శిని ఎన్నుకుంటారు. వచ్చే ఏడాది ఏప్రిల్ లో జరిగే పార్టీ మహాసభలో పూర్తిస్థాయి ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే వరకూ పార్టీకి సారధ్యం వహించాల్సిందిగా సీపీఎం పొలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ ప్రకాశ్ కారత్ ను కోరినట్లు తెలుస్తున్నది. శుక్ర, శనివారాల్లో సీపీఎం పోలిట్ బ్యూరో, ఆదివారం కేంద్ర కమిటీ సమావేశం జరిగాయి. ప్రస్తుతానికి ఎటువంటి మార్పుల్లేవని సీపీఎం వర్గాలు తెలిపాయి. లౌకిక శక్తులను ఏకం చేయడానికి అనుసరించాల్సిన వ్యూహంపై తాము పోలిట్ బ్యూరో, కేంద్ర కమిటీ సమావేశాల్లో చర్చించామని ఆ నేత చెప్పారు. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న హర్యానాలో ఇండియా కూటమిలో భాగంగా పోటీ చేస్తోంది. త్వరలో జరిగే మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని ఆ నేత అన్నారు.

# జైల్లో టార్చర్ చేశారు: కేజ్రీవాల్



**చండీగఢ్:** ఆమ్ఆద్మీపార్టీ(ఆప్)చీఫ్, ఢిల్లీమాజీసీఎం అరవింద్‌కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు.ఆదివారం(సెప్టెంబర్29)హర్యానాలో జరిగిన బహిరంగసభలో కేజ్రీవాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ'జైలులో నన్ను మానసికంగా, శారీరకంగా చిత్రహింసలు పెట్టేందుకు ప్రయత్నించారు.నేను షుగర్ పేషేంట్‌ను.నాకు రోజుకు నాలుగు ఇన్సులిన్ ఇంజెలిక్షన్లు అవసరం. జైలులో నాకు ఇన్సులిన్ ఇంజెక్షన్లు అందకుండా చేశారు.అయితే వారికి తెలియని విషయం ఏంటంటే.వాళ్లు నన్ను ఏమీ చేయలేరు.ఎందుకంటే నేను హర్యానా బిడ్డను'అని కేజ్రీవాల్ అన్నారు. లిక్కర్ స్కామ్ కేసులో ఐదు నెలలు జైలులో గడిపిన తర్వాత కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. దీంతో ఆయన సెప్టెంబర్ 13న తీహార్ జైలు నుంచి విడుదలయ్యారు. అనంతరం ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేశారు.ఢిల్లీ ప్రజలు మళ్లీ ఆమ్ఆద్మీపార్టీకి అధికారం ఇస్తేనే తాను సీఎం పదవి తీసుకుంటానని తెలిపారు.

## హర్యానా ఎన్నికలకు పెరోల్‌పై

# డేరా బాబా రాక




**రోహ్‌తక్:** ఇద్దరు మహిళా శిష్యురాళ్లపై అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ మరోసారి 20 రోజుల తాత్కాలిక పెరోల్ కోసం అభ్యర్థించారు. అక్టోబర్ 5న జరగనున్న హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందుగా ఆయన పెరోల్‌కు అభ్యర్థించారు. దీంతో ఈ ఎన్నికలకు ముందే రామ్ రహీమ్ జైలు నుంచి బయటకు వచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.రామ్ రహీమ్ ఈ ఏడాది ఆగస్టు 13న 21 రోజుల పెరోల్‌పై రోహ్‌తక్ జిల్లాలోని సునారియా జైలు నుంచి బయటకు వచ్చారు. గుర్మీత్ రామ్ రహీమ్‌కు హర్యానాలో లక్షలాదిమంది అనుచరులున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు ముందు రామ్ రహీమ్ జైలు నుంచి బయటకు వస్తే, అది ఎన్నికలపై పెను ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హర్యానాలో అక్టోబరు 5న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.

## విజయవాడలో విషాదం.. ఇద్దరు పిల్లలతో సహా స్క్రూ బ్రిడ్జిలో దూకిన తల్లి

**విశాఖపట్నం,(ది క్రైమ్ న్యూస్):** విజయవాడలో విషాదం చోటు చేసుకుంది. స్క్రూ బ్రిడ్జి వద్ద ఓ తల్లి తన ఇద్దరు ఆడపిల్లలతో కలిసి బందర్ కాలువలోకి దూకింది. ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానికులు తల్లి,పిల్లల్ని కాపాడేందుకు ప్రయత్నించారు. సంవత్సరంలోపు వయసుగల పసికందును వెలికి తీశారు. అత్యవసర చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అయితే హాస్పటల్‌కు తరలించే లోపే పసికందు మృతి చెందినట్లు తెలుస్తోంది. తల్లి, కుమారుడు కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# తక్కువ క్రెడిట్ స్కోర్‌తో బోలెడు సమస్యలు..

## ఈ టిప్స్ పాటిస్తే సమస్యలు ఫసక్..!




భారతదేశంలో ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా బ్యాంకింగ్ రంగంలో కీలక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా లోన్ ఇవ్వడానికి బ్యాంకులు కస్టమర్ చెల్లింపు పరిస్థితిని తెలుసుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటున్నాయి. పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది ప్రస్తుత రోజుల్లో సర్వసాధారణమైంది. అయితే లోన్ తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లినప్పుడు లోన్ ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరిస్తూ ఉంటాయి. ముఖ్యంగా బ్యాంకులు లోన్ ఇవ్వడానికి కస్టమర్ క్రెడిట్ స్కోర్‌ను పరిగణలోకి తీసుకుంటున్నాయి. అయితే క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉంటే చాలా సింపుల్‌గా రుణాన్ని రిజెక్ట్ చేస్తూ ఉంటాయి. కస్టమర్లు చేసే కొన్ని తప్పుల కారణంగా తక్కువ సిబిల్ స్కోర్ ఉంటుందని చాలా మందికి తెలియదు. ఈ నేపథ్యంలో లోన్ రిజెక్ట్ కాకుండా ఉండడానికి మెరుగైన క్రెడిట్ స్కోర్ ఎలా మెయింటెన్ చేయాలో? ఓసారి తెలుసుకుందాం. బిల్లుల చెల్లింపు మంచి క్రెడిట్ స్కోర్ మెయింటేన్ చేయాలంటే మీ క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు, ఇతర బకాయిలను సకాలంలో చెల్లించాలని నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యంగా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వివరిస్తున్నారు. క్రెడిట్ కార్డుల వినియోగం కస్టమర్లు వారి వద్ద ఉన్న క్రెడిట్ కార్డుల్లో వినియోగ పరిమితిని 30 శాతం కంటే తక్కువ ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. అధిక క్రెడిట్ వినియోగం ఆర్థిక ఇబ్బందులను సూచిస్తుందని తద్వారా క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. రుణాల మిశ్రమం సాధారణంగా మన అవసరానికి సంబంధించి తీసుకున్న రుణాలు మన క్రెడిట్ స్కోర్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సెక్యూర్డ్ రుణాలు అంటే గృహ రుణాలు వంటివి, అలాగే అసురక్షిత క్రెడిట్ అంటే క్రెడిట్ కార్డ్‌ల వంటివి ఉపయోగించే సమయంలో జాగ్రత్త వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల తీసుకునే సమయంలో మనకు అవసరమైన క్రెడిట్‌ను మాత్రమే తీసుకోవాలని పేర్కొంటున్నారు. లోన్ అప్లికేషన్ల వినియోగం మీరు లోన్ లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ రుణదాత మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తాడు. ఫలితంగా మీ రుణ అవసరాన్ని బేరీజు వేసుకుని మీ క్రెడిట్ స్కోర్ తగ్గే ప్రమాదం ఉంది. అందువల్ల లోన్ తీసుకోవాలని అనుకున్నప్పుడు 15 రోజుల వ్యవధిలోనే మీకు అవసరమైన బ్యాంకులకు వెళ్లి రుణ వడ్డీ రేట్లను కనుగొనడం ఉత్తమం. ఇలా చేయడం ద్వారా క్రెడిట్ స్కోర్ తగ్గదని నిపుణులు పేర్కొంటున్నారు. క్రెడిట్ నివేదిక లోపాలు లేదా అనధికారిక లావాదేవీలు లేవని నిర్ధారించుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను కాలానుగుణంగా సమీక్షించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మీరు ఏవైనా వ్యత్యాసాలను కనుగొంటే వాటిని సరిదిద్దడానికి వెంటనే సంబంధిత ఏజెన్సీకు నివేదించాలని సూచిస్తున్నారు.

# ప్రయాణికులకు శుభవార్త! ఈ అన్ని రైల్వే స్టేషన్లలో టికెట్ల కోసం డిజిటల్ చెల్లింపు సదుపాయం




రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఇప్పుడు రైల్వే స్టేషన్లలో రైలు టిక్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు ప్రయాణీకులు కోడ్ ద్వారా డిజిటల్‌గా ఛార్జీలను చెల్లించవచ్చు. పశ్చిమ రైల్వేలు గుజరాత్‌లోని రాజ్‌కోట్, భావ్‌నగర్ డివిజన్‌లలోని అన్ని స్టేషన్లలో కోడ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక త్వరలో అన్ని స్టేషన్‌లలో ఈ విధానం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కొత్త కార్యక్రమం కింద రాజ్‌కోట్ డివిజన్‌లోని రాజ్‌కోట్, జామ్‌నగర్, సురేంద్రనగర్, ద్వారక సహా అన్ని చిన్న, పెద్ద స్టేషన్‌లలోని అన్ని రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్ టికెట్ కౌంటర్లలో క్యూఆర్ కోడ్ ద్వారా రైల్వే టిక్కెట్‌ల చెల్లింపును అంగీకరించే సౌకర్యం కల్పించామని డివిజనల్ రైల్వే ప్రతినిధి తెలిపారు. డివిజనల్ రైల్వే మేనేజర్ అశ్వనీ కుమార్, భావ్‌నగర్ డివిజనల్ రైల్వే మేనేజర్ రవీష్ కుమార్ లు క్యూఆర్ కోడ్‌ని ఉపయోగించి టికెట్ ఛార్జీలను డిజిటల్‌గా చెల్లించాలని ప్రయాణీకులను అభ్యర్థించారు. భావ్‌నగర్ డివిజన్‌లోని భావ్‌నగర్ టెర్మినస్, బోటాడ్, గాంధీగ్రామ్, జునాగఢ్, పోర్ బందర్, వెరావల్‌తో సహా అన్ని చిన్న, పెద్ద స్టేషన్‌లలోని అన్ని రిజర్వ్ చేయబడిన, రిజర్వ్ చేయని టికెట్ కౌంటర్లలో కోడ్ ద్వారా రైల్వే టిక్కెట్‌ల చెల్లింపును అంగీకరించే సౌకర్యం అందించారు. రాజ్‌కోట్, భావ్‌నగర్ డివిజన్ డిజిటల్ చెల్లింపు పద్ధతులను ఉపయోగించి నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి, ప్రయాణీకులకు సాఫీగా, మరింత సమర్థవంతమైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. డివిజన్‌లోని రిజర్వేషన్ కార్యాలయం, బుకింగ్ కార్యాలయం అన్ని కౌంటర్లలో కోడ్ పరికరాలు అమర్చారు. రైల్వే ప్రయాణికులు టిక్కెట్ ఛార్జీలు చెల్లించేందుకు క్యూఆర్ కోడ్ డిజిటల్ మాధ్యమం సౌకర్యం కల్పిస్తున్నారు. రైల్వే ప్రయాణికులు ఇప్పటికే యూటీఎస్ మొబైల్ యాప్, వంటి వివిధ డిజిటల్ చెల్లింపు ఎంపికలను టిక్కెట్ ఛార్జీని చెల్లించడానికి అందుబాటులో ఉన్నాయి. ఈ రకమైన డిజిటల్ చెల్లింపు వ్యవస్థను మరింత ఉపయోగకరంగా, సాఫీగా మార్చే లక్ష్యంతో, రాజ్‌కోట్ డివిజన్ దీనిని విస్తరించింది. ఈ కొత్త డిజిటల్ చెల్లింపు విధానం ఇప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా టిక్కెట్ ఛార్జీలు చెల్లించడానికి ప్రయాణీకులకు మరింత సౌలభ్యాన్ని అందిస్తుంది. దీని ద్వారా ఏ ప్రయాణీకుడైనా తన టికెట్ ఛార్జీలను సజావుగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించవచ్చు.

# అద్దె ఒప్పందం 11 నెలలకే ఎందుకు చేసుకుంటారో తెలుసా.?




ఇంటి కోసం లేదా దుకాణం కోసం అద్దెకు తీసుకోవడం సర్వసాధారణమైన విషయం. దేశంలో చాలా సొంతింటిలో ఉంటున్న వారి కంటే, సొంత దుకాణాల్లో వ్యాపారాలు చేస్తున్న వారి కంటే అద్దె ఇంట్లో ఉంటున్న వారే ఎక్కువని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే అద్దెకు తీసుకునే సమయంలో రెంటల్ అగ్రిమెంట్ చేసుకుంటారని మనకు తెలిసిందే. అద్దెకు ఇచ్చే వారికి, అద్దె తీసుకునే వారి మధ్య ఈ ఒప్పందం జరుగుతుంటుంది. రెంటల్ అగ్రిమెంట్‌లో యజమాని పేరు, చిరునామా, అద్దె మొత్తం ఎంత.? ఎంత వ్యవధి కోసం అద్దె తీసుకుంటున్నారు, ఇంకా ఏమైనా ఇతర నిబంధనలు లేదా షరతులు ఉంటే వాటిని అందులో పేర్కొంటారు. అద్దె ఒప్పందం అనేది ఒక రకమై లీజు ఒప్పందం లాంటిది. వీటిని వైట్ పేపర్స్‌పై లేదా, బాండ్ పేపర్‌పై రాసి సాక్ష్యుల సమక్షంలో ఒప్పందాలు చేసుకుంటారు. అయితే చాలా వరకు రెంటల్ అగ్రిమెంట్స్ 11 నెలల వ్యవధికి మాత్రమే చేసుకుంటారు. అయితే 11 నెలలకే రెంటల్ అగ్రిమెంట్ ఎందుకు చేసుకుంటారన్న దానిపై ఎప్పుడైనా సందేహం వచ్చిందా.? దీని వెనకాల అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. 11 నెలలకు రెంటల్ అగ్రిమెంట్ చేసుకోవడానికి కారణాల్లో రిజిస్ట్రేషన్ చట్టం 108 ఒకటి. రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సెక్షన్ 17 నిబంధనల ప్రకారం ఏడాది కంటే తక్కువ లీజు ఒప్పందం చేసుకోవడం కుదరదు. ఏడాదికి లీజు ఒప్పందం చేసుకుంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా కాస్త వ్యయప్రయాసలతో కూడుకున్న అంశం కావడంతో చాలా మంది కేవలం 11 నెలలకే రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. తిరిగి 11వ తనెల పూర్తి కాగానే మళ్లీ, మరో 11 నెలలకు రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ఇదండీ 11 నెలల రెంటల్ అగ్రిమెంట్ వెనకాల ఉన్న అసలు ఉద్దేశం.

# 21 ఏళ్లలో రూ. 70 లక్షలు.. నెలకు ఎంత సేవ్ చేయాలంటే..



సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సేవ్ చేసుకోవాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఇది వారి వారి ఆదాయాలకు అనుగుణంగా మారుతుంటుంది. సంపాదించే ప్రతీ ఒక్కరూ సేవింగ్స్ చేయాలని ఆర్థిక నిపుణులు సైతం చెబుతుంటారు. ఒకప్పుడు కర్చు పెట్టిన తర్వాత మిగిలిన మొత్తాన్ని సేవ్ చేసే వారు. కానీ ప్రస్తుతం పొదుపు చేసిన తర్వాత మిగిలిన మొత్తాన్నే ఖర్చు చేస్తున్నారు. ఇక పెట్టుబడి పెట్టేందుకు ఎన్నో రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. కష్టపడి సంపాదించిన సొమ్ముకు భద్రతతో పాటు, మంచి రిటర్న్స్ రావాలని ప్రతీ ఒక్కరూ ఆశిస్తుంటారు. అలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టాఫీస్ పలు రకాల పథకాలను అందిస్తోంది. ఇలాంటి బెస్ట్ స్కీమ్స్‌లో సుకన్య సమృద్ధి యోజన ఒకటి. బాలికల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో రూ. 250 నుంచి గరిష్టంగా ఏడాదికి రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఈ పథకంలో మొత్తం 15 ఏళ్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ లభిస్తుంది. మరి ఈ పథకంలో భాగంగా రూ. 70 లక్షలు పొందాలంటే నెలకు ఎంత ఇన్వెస్ట్ చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీ కూతురు పుట్టిన రోజు నుంచే సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రారంభించి ఏటా రూ. 1.5 లక్ష డిపాజిట్ చేశారనుకుందాం. ఈ లెక్కన మీరు ప్రతీ నెల రూ. 12,500 సేవ్ చేయాల్సి ఉంటుంది. ఇలా 15 ఏళ్లు పెట్టుబడి పెడితే మొత్తం రూ. 22,50,000 అవుతుంది. ప్రస్తుతం ఈ పథకానికి 8.2 శాతం వడ్డీ లభిస్తోంది. 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ సమయంలో ర. 46,77,578 వడ్డీగా పొందుతారు. దీంతో మీ కూతురు 21 ఏళ్ల నాటికి అసలు, వడ్డీతో కలిపి మొత్తం రూ. 69,27,578 అంటే సుమారు రూ.70 లక్షలు పొందొచ్చు.ఉదాహరణకు మీరు ఒకవేళ 2024 సెప్టెంబర్‌లో ఈ పథకంలో చేరితే మీకు 2045 నాటికి రూ.7 లక్షలు పొందొచన్నమాట.ఇక ఈ పథకంలో పెట్టుబడిఎట్టినవారికి1961లోనిసెక్షన్80%కిందపన్నుఆదాఅవకాశం కూడా లభిస్తుంది.

# వ్యాపారం

## దృష్టి లోపం ఉన్న వారికి కూడా మేలైన బ్యాంకింగ్ సేవలు..

### బ్రెయిలీ డెబిట్ కార్డు లాంచ్ ద్వారా ఆ సమస్యలు దూరం




భారతదేశంలో ఇటీవల కాలంలో బ్యాంకింగ్ సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని బ్యాంకు ఖాతాల ద్వారానే లబ్ధిదారులకు అందిస్తున్నాయి. ముఖ్యంగా జన్-ధన్-ఖాతాలు భారతదేశంలో బ్యాంకింగ్ విప్లవాన్నే సృష్టించాయని చెప్పాలి. భారతదేశ పౌరులందరికీ జీరో బ్యాలెన్స్ అకౌంట్ల ద్వారా బ్యాంకింగ్ సేవలను అన్ని బ్యాంకులు అందించాయి. ముఖ్యంగా డెబిట్ కార్డుల ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు కూడా పెరిగాయి. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి బ్యాంకులకు వెళ్లే అవసరం లేకుండా డెబిట్ కార్డులను ఉపయోగించి ఏటీఎంల ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే వారు ఇటీవల కాలంలో బాగా పెరిగారు. అయితే దృష్టి లోపం ఉన్న వారు బ్యాంకింగ్ సేవలను పొందడంలో ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా వారికంటూ ప్రత్యేక చర్యలు ఏవీ లేకపోవడంతో వారు ఇంకా నగదు డిపాజిట్, విత్‌డ్రా కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో దృష్టి లోపం ఉన్న వారికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ గుడ్‌న్యూస్ చెప్పింది. బ్రెయిలీ డెబిట్ కార్డులను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలుసుకుందాం. ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ దృష్టి లోపం ఉన్న కస్టమర్ల కోసం పీఎన్‌బీ అంత: దృష్టి పేరులో బ్రెయిలీ డెబిట్ కార్డ్‌ను ప్రారంభించింది. ఈ కాంటాక్ట్‌లెస్ నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఎన్‌సీఎంసీ) డెబిట్ కార్డ్ రూపే నెట్‌వర్క్‌లో అందుబాటులో ఉందని పీఎన్‌బీ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త బ్రెయిలీ డెబిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టడం అనేది చేరిక, ఆర్థిక సౌలభ్యంపై పీఎన్‌బీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆ బ్యాంకు ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించేందుకు పీఎన్‌బీ ఇలాంటి చర్యలను తీసుకుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే పీఎన్‌బీ దృష్టి లోపం ఉన్న కస్టమర్ల కోసం ప్రత్యేక చర్యలను తీసుకోవడం అభినందనీయమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దేశంలోని అందరికీ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఇలాంటి చర్యలు ఉపయోగపడతాయని వివరిస్తున్నారు.

## యూపీఐ నగదు చెల్లింపుల్లో ఆ తప్పు చేశారా..? ఈ టిప్స్ పాటిస్తే మీ సొమ్ము వాపస్



భారతదేశంలో 2016లో నోట్లను రద్దు చేశాక ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందుకున్నాయి. ముఖ్యంగా ఎన్‌పీసీఐ అందుబాటులోకి తీసుకువచ్చిన యూపీఐ పేమెంట్స్ సదుపాయం ద్వారా చాలా మంది నగదును ఈజీగా బదిలీ చేస్తున్నారు. ముఖ్యంగా యూపీఐ చెల్లింపుల వల్ల దేశంలో చిల్లర సమస్యకు చెక్ పడినట్లు అయ్యింది. అలాగే వ్యక్తిగత బ్యాంకు అకౌంట్లకు నగదు బదిలీ కూడా బ్యాంకునకు వెళ్లాల్సిన అవసరం లేకుండా యూపీఐ చెల్లింపులు ద్వారా చేయడం ప్రజలకు అలవాటు అయ్యింది. అయితే యూపీఐ ద్వారా ఒక వ్యక్తికి పంపబోయి వేరే వ్యక్తికి నగదును బదిలీ చేస్తే అవి తిరిగి రావు అని చాలా మంది చెబుతూ ఉంటారు. కానీ, నిర్దిష్ట విధానాన్ని పాటించడం ద్వారా మనం పొరపాటున వేరే వ్యక్తికి బదిలీ చేసిన సొమ్మును వాపస్ పొందవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో యూపీఐ ద్వారా వేరే వ్యక్తికి బదిలీ చేసిన సొమ్మును ఎలా వాపసు పొందవచ్చో? ఓసారి తెలుసుకుందాం. యూపీఐ ద్వారా బదిలీ చేసిన నగదు వాపసు పొందడం ఇలా మీరు ముందుగా ఏ యాప్ ద్వారా నగదు బదిలీ చేశారో? ఆ యాప్‌లో లావాదేవీ నెంబర్ ద్వారా టిక్కెట్ రైజ్ చేసి కంప్లైంట్ చేయాలి. అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌ను సందర్శించి, 'వివాద పరిష్కార యంత్రాంగం' విభాగాన్ని సెలెక్ట్ చేసి ఆన్‌లైన్ ఫారమ్‌ను పూరించాలి. లావాదేవీ ఐడీ, వర్చువల్ చెల్లింపు చిరునామా, బదిలీ చేసిన మొత్తం, లావాదేవీ తేదీ, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌తో సహా అవసరమైన వివరాలను అందించాలి. అనంతరం అకౌంట్‌లో సొమ్ము బదిలీ జరిగినట్లు మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను అప్‌లోడ్ చేయాలి. అక్కడ మీ ఫిర్యాదుకు కారణం 'మరో ఖాతాకు తప్పుగా బదిలీ చేయబడింది' ఎంచుకోవాలి. అనంతరం మీ ఫిర్యాదు పరిష్కారమవుతుంది. ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే ముందుగా టీపీఏపీ, తర్వాత పీఎస్‌పీ బ్యాంక్ (చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్ బ్యాంక్), అనంతరం బ్యాంకును సమస్య పరిష్కారం కోసం సంప్రదించాలి. ఒక నెల తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే లేదా ప్రతిస్పందనతో మీరు అసంతృప్తి చెందితే, డిజిటల్ లావాదేవీల కోసం ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌ని సంప్రదించాలి.

## ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితి పెంపు.. ఆ బ్యాంకుల్లో ప్రత్యేక ఆఫర్లు


భారతదేశంలో పెట్టుబడిదారులు నమ్మకమైన పెట్టుబడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటూ ఉంటారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన మార్పుల వల్ల ఎఫ్‌డీల కంటే మంచి పెట్టుబడి ఎంపికలు ప్రజాదరణ పొందుతున్నాయి. క్రమేపి బ్యాంకుల్లో ఎఫ్‌డీల్లో డిపాజిట్ చేసే వారి సంఖ్య క్రమేపి తగ్గుతుంది. ఈ నేపథ్యంలో కస్టమర్లను ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించడానికి చాలా బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లను లాంచ్ చేస్తున్నాయి. సాధారణ ఎఫ్‌డీలతో పోలిస్తే ఈ ప్రత్యేక ఎఫ్‌డీలు అధిక వడ్డీను అందిస్తున్నాయి. తాజాగా ప్రముఖ బ్యాంకులు అన్నీ ప్రత్యేక ఎఫ్‌డీల కాలపరిమితిని పెంచాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితిని పెంచాయో? ఓ సారి తెలుసుకుందాం. పొడగింపులను ప్రకటించిన బ్యాంకులు ఇవే ఇండియన్ బ్యాంక్ తన ప్రత్యేక ఎఫ్‌డీల కోసం పొడిగింపును ప్రకటించింది. ఎఫ్‌డీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ గడవు జూన్ 30తో ముగిసినా మరోసారి పెంచారు. ఐడీబీఐ బ్యాంక్‌కు సంబంధించిన ప్రత్యేక ఉత్సవ్ ఎఫ్‌డీల గడువు కూడా సెప్టెంబర్ 30, 2024 వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ పథకం గడువు జూన్ 30, 2024న ముగిసినా వినియోగదారులను ఆకర్షించడానికి బ్యాంకు మరోసారి గడువును పొడగించింది. పంజాబ్ సింధ్ బ్యాంక్ లిమిటెడ్ పిరియడ్ ప్రత్యేక డిపాజిట్ల కాలపరిమితిని పెంచింది. ఈ గడువు సెప్టెంబర్ 30, 2024కి ముగుస్తుంది. ప్రముఖ బ్యాంకు ఎస్‌బీఐ కూడా ప్రత్యేక డిపాజిట్లపై కాలపరిమితిని పెంచింది. అమృత్ కలాష్ స్కీమ్, ఎస్‌బీఐ వీ కేర్ ఎఫ్‌డీల కాలపరిమితిని ఎస్‌బీఐ పెంచింది. ఎస్‌బీఐ కూడా ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితిని సెప్టెంబరు 30, 2024 వరకు పెంచింది.

# చందన


# 13 రోజుల్లో.. మూడుసార్లు ఆమె ఎవరెస్ట్‌ను జయించింది!

పదమూడు రోజుల్లో మూడుసార్లు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి ప్రపంచంలోనే మొదటి మహిళగా పూర్ణిమా శ్రేష్ట గుర్తింపు పొందింది. నేపాల్‌లో వృత్తి రీత్యా ఫొటో జర్నలిస్ట్ అయిన 33 ఏళ్ల పూర్ణిమ, సాటి మహిళలను ప్రోత్సహించడానికి సవాళ్లనే సోపానాలుగా చేసుకుంటున్నాను అంటోంది. 'ప్రపంచంలో ఒకే సీజన్‌లో ఎవరెస్ట్ శిఖరాన్ని మూడుసార్లు అధిరోహించిన మొదటి మహిళగా గుర్తింపు రావడం ఎంతో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. పర్వతారోహణలో పాల్గొంటున్న మహిళలను ఇప్పటికీ వేళ్లమీద లెక్కించవచ్చు. వారికి ఆసక్తి ఉంటుంది. కానీ, భయంతో వెనకంజ వేస్తుంటారు. ఇప్పుడు చాలామంది యువతులు పర్వతారోహణ గురించి నన్ను కలుస్తుంటారు. వారిలో ప్రభావంతమైన మార్పును తీసుకు రాగలుగుతున్నందుకు ఆనందంగా ఉంది. రాబోయే రెండేళ్లలో 14 మంది మహిళలను ఎవరెస్ట్ అధిరోహణకు తీసుకెళ్లగలనని నమ్మకం ఉంది. మూస పద్ధతికి స్వస్తి... ఎప్పుడూ ఒక విధమైన జీవనంలో మూసపద్ధతిలో కొనసాగడం నాకు ఇష్టం ఉండదు. అలాగని నేనేమీ సంపన్నుల ఇంట్లో పుట్టలేదు. మా అమ్మానాన్నలు నేపాల్‌లోని గోరా? ప్రాంతంలోని మారుమూల గ్రామంలో నివసిస్తున్న రైతులు. నా చిన్నప్పుడు ఇంట్లో ఎప్పుడూ నీటి కొరత ఉండేది. రాగిబిందెతో కిలోమీటర్ల దూరం నుంచి నీళ్లు మోసుకొచ్చేదాన్ని. ఆ కష్టం నాలో సవాళ్లకు మార్గం చూపింది. ఇప్పటివరకు ఎనిమిది శిఖరాలను అధిరోహించాను. నా సవాళ్ల సాధన కోసం నా స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యుల నుండి డబ్బు తీసుకున్నాను. గైడింగ్ కంపెనీ నుండి కొంత లోన్ తీసుకున్నాను. తిరిగి ఈ అప్పు తీర్చడానికి మౌంటనీయర్ గైడ్‌గా చేయాలనుకుంటున్నాను. రికార్డ్ సాధించి, పర్వతారోహణలో మహిళలు పాల్గొనడానికి ఉన్న అడ్డంకులను తొలగించాలన్నది నా లక్ష్యం. చాలామంది అడ్డు చెప్పారు. కానీ, 8,000 కిలోమీటర్ల రికార్డ్‌ను సాధించాను. 'ఒక సాధారణ అమ్మాయి రికార్డ్ బ్రేక్ చేసింది' అనే మాటలు విన్నప్పుడు, ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నందుకు ఎంతో సంతోషంగా ఉన్నాను. అలసట కలిగినా.. ఈ వసంత కాలంలో ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు సులువుగానే అధిరోహించాను. తర్వాత మూడవసారి కొంచెం అలసటతో కిందటి నెల 25వ తేదీని అధిరోహణ ప్రారంభమైంది. నా గైడ్, నేను ఈ అధిరోహణకు బయల్దేరాం. అలసటతో నా అడుగులు భారంగా అనిపించాయి. శిఖరాగ్రానికి చేరుకోవడానికి మధ్యలోనే





అలసటతో కొంతసేపు నిద్రలోకి జారుకున్నాను. నిద్రలేపడానికి గైడ్ నా ముఖంపైకి మంచుగడ్డలను విసరాల్సి వచ్చింది. వాతావరణం అనుకూలంగా ఉండటంతో త్వరగానే తేరుకున్నాను. ఒక్కో అడుగు వేయడంపై దృష్టి పెట్టి మధ్యాహ్నం ఒంటి గంటకు శిఖరాగ్రానికి చేరుకుని రికార్డ్ సృష్టించాను. దాదాపు ఒక గంటపాటు పై భాగంలోనే ఉన్నాం. నేను చాలా ఉద్వేగానికి లోనయ్యాను. కలల సాధనకు కృషి.. స్కూల్ చదువు పూర్తయ్యాక ఫొటో జర్నలిజం చేశాను. 2017లో ఎవరెస్ట్ మారథాన్ కవర్ చేసే ఫొటోగ్రఫీ అసైన్‌మెంట్ సమయంలో పర్వతారోహణ ప్రపంచానికి పరిచయం అయ్యాను. పర్వతాలను కలుసుకోవడానికి అంత సమయం పట్టిందే అని చాలా బాధపడ్డాను. శిఖరపు అంచున నిలబడి, అక్కడినుంచి ప్రపంచాన్ని చూడటంలోని కష్టాన్ని అర్థం చేసుకోవాలనుకున్నాను. చాలా మంది స్త్రీలు ఇంటిపని కోసం మాత్రమే పుట్టారని అనుకుంటారు. గ్రామాల్లో చాలామంది అమ్మాయిలు మధ్యలోనే చదువు మానేస్తుంటారు. పెళ్ళే జీవనసాఫల్యంగా ఉంటారు. ఆ తర్వాత వెంటనే మాతృత్వం. ఇంటిపనులతో జీవితం. ఇలా ఉండకూడదు నా జీవనం అనుకున్నాను. 2018లో నా పర్వతారోహణ ప్రక్రియను ప్రారంభించాను. 2022లో కాంచన్ జంగా, లోత్సే, మకాలును అధిరోహించాను. అదే నెలలో అతి తక్కువ రోజుల్లో మూడుసార్లు ఎవరెస్ట్‌ను అధిరోహించగలననే నమ్మకం కలిగింది. ఎవరెస్ట్ పైనుంచి కొత్తగా లేదా గొప్ప పనిచేస్తే ప్రజలు ముఖ్యంగా మహిళల్లో మార్పు వస్తుంది అనుకున్నాను. వాళ్లు కూడా తమ పట్ల శ్రద్ధ వహిస్తారని నా నమ్మకం. ప్రజలలో మహిళల పట్ల ఉన్న అభిప్రాయాన్ని మార్చడమే నా ఉద్దేశ్యం. తమ సామర్థ్యాలను విశ్వసించ లేనివారు కలలను సాకారం చేసుకోలేరు.. మనం ఏం సాధించాలని అనుకుంటున్నామో దానిని మనలోనే అన్వేషించాలి. అప్పుడు మనలోని అంకితభావం, ధైర్యంతో ముందడుగు వేస్తే ఆ ఆశయమే అత్యున్నత శిఖరాలను చేర్చుతుంది" అని వివరించే పూర్ణిమ మాటలు యువతకు స్ఫూర్తిని కలిగిస్తాయి.



## రంగురంగుల ఆహారాలతో ఆరోగ్యం పదిలం..!

మనం తినే ఆహారంలో వివిధ రకాల పోషకాలు సమతుల్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించగలుగుతాం. అందుకే పోషకాహార నిపుణులు మనం తినే ఆహారంలో అన్ని రంగుల్లోని పండ్లు, కూరగాయలు ఉండాలంటున్నారు. ముఖ్యంగా రెయిన్‌బో(ఇంద్ర ధనుస్సు) డైట్ ఫాలో అవ్వాలని చెబుతున్నారు. ఏంటీది అనేకదా..!. ఏం లేదండీ ఇంద్రధనుస్సులోని ఏడు రంగుల్లో ఉండే కూరగాయాలు, పండ్లు తీసుకుంటే అన్ని రకాల పోషకాలు శరీరానికి అందడమే గాక చక్కటి ఆరోగ్యం కూడా మన సొంతం అవుతుందని చెబుతున్నారు. ఈ డైట్ వల్ల జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చని అంటున్నారు. అలాంటి ఈ రెయిన్‌బో డైట్‌లో రంగుల వారీగా ఉండే కూరగాయాలు, పండ్లు వర్గీకరణ, వాటి ప్రయోజనాలు గురించి సవివరంగా తెలుసుకుందామా..! ఇంద్రధనుస్సులో ఏడు రంగులు ఉంటాయని మనకు తెలుసు. అలాగే రెయిన్‌బో డైట్ అంటే ఎరుపు, పసుపు, ఊదా, ఆకుపచ్చ, నారింజ వంటి వివిధ రంగుల్లో పండ్లు, కూరగాయలను కలిగి ఉంటుంది. అందులోని ప్రతి రంగుతో కూడిన కూరగాయాలు, పండ్లు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో చూద్దామా..! రెడ్ ఫుడ్స్: ఇవి లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. అందువల్ల ఇవి గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడమే గాక కేన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఈ రంగు కూరగాయలు, పండ్లు ప్రోస్టేట్, మూత్ర నాళం, డీఎన్‌ఏ ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయి. అందువల్ల ఎరుపు రంగులో ఉండే యాపిల్స్, చెర్రీస్, నారింజ, బెర్రీలు, పుచ్చకాయలు, ఎర్ర ద్రాక్ష, బీట్‌రూట్‌లు, టమోటాలు మొదలైనవి తప్పక తినమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ ఫుడ్స్: క్లోరోఫిల్ పుష్కలంగా ఉండటం వల్ల అవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి జీర్ణక్రియకు తోడ్పడతాయి. అలాగే శరీరానికి కావాల్సిన రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఈ ఆహారాలు కంటి, ఊపిరితిత్తులు, కాలేయం, కణాల ఆరోగ్యానికి తోడ్పడతాయి. త్వరగా గాయాలు నయం అవ్వడంలో, చిగుళ్ల ఆరోగ్యంలో సహాయపడతాయి. ఆకుపచ్చ రంగులో ఉండే అవోకాడో, ద్రాక్ష, కివి, బేరి, బ్రోకలీ, దోసకాయ, ఆస్పరాగస్, క్యాబేజీ, బీన్స్, మొదలైనవి తీసుకోవాలి. వైట్ ఫుడ్స్: దీనిలో అల్లిసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అవి యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి ఎముకలకు మద్దతునిస్తాయి. అలాగే గుండె జబ్బులు, కేన్సర్‌తో పోరాడుతాయి. అందుకోసం అరటిపండ్లు, వెల్లుల్లి, కాలీఫ్లవర్, బంగాళదుంపలు, పుట్టగొడుగులు, ఖర్జూరం, అల్లం, ముల్లంగి మొదలైనవి తినండి. పసుపు ఆహారాలు: వీటిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఈ సిట్రస్ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, చర్మ సంరక్షణలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. అందుకోసం నిమ్మకాయలు, పైనాపిల్, అత్తి పండ్లను, మొక్కజొన్న, పసుపు మిరియాలు, పసుపు టమోటాలు, మామిడి, బంగారు కివి మొదలైనవి. ఈ ఆహారాలు కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు మంచివి పర్పుల్ ఫుడ్స్: వీటిలో ఆంథోసైనిన్‌లు అధికంగా ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని పెంచుతాయి. కడుపులోని మంటను తగ్గించి గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. ముఖ్యంగా గుండెకు, మెదడుకు, ఎముకలకు, ధమనులకు, జ్ఞానానికి మేలు చేస్తాయి. ఈ ఆహారాలు కేన్సర్‌తో పోరాడటమే గాకుండా ఆరోగ్యకరమైన వృద్ధాప్యానికి కూడా తోడ్పడతాయి. అందుకోసం ప్లం, ప్రూనే, బ్లాక్‌బెర్రీ, అత్తి పండ్లను, ఎండుద్రాక్ష, వంకాయ, ఊదా క్యాబేజీ, బ్లూబెర్రీస్, పర్పుల్ ద్రాక్ష మొదలైనవి. ఆరెంజ్ ఫుడ్స్: వీటిలో ఉండే బీటా–కెరోటిన్‌తో కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. నరాలు, కండరాల ఆరోగ్యానికి, రక్తపోటును అదుపులో ఉంచడానికి ఇవి చాలా అవసరం. దీని కోసం నారింజ, గుమ్మడికాయ, బొప్పాయి, పసుపు, చిలగడదుంపలు మొదలైనవి తీసుకోవాలి. ఎల్లప్పుడూ వివిధ రంగుల కూరగాయలు, పండ్లు తినాలని లక్ష్యంగా పెట్టుకోండి. ఈ ఆహారాలు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి, ఇవి మెదడు కణాలను దెబ్బతినకుండా రక్షించడంలో సహాయపడతాయి, అభిజ్ఞా పనితీరును పెంచుతాయి.

## లెమన్‌గ్రాస్ టీతో ఎన్ని లాభాలో తెలుసా..!



మనం ఎన్నో రకాల టీల గురించి విన్నాం. వాటిలో కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ టీ వంటి పలు పానీయాలు గురించి కూడా విన్నారు. అలాంటి కోవకు చెందిన నిమ్మగడ్డి టీ గురించి విన్నారా. దీని వల్ల కూడా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. జీర్ణక్రియ దగ్గర నుంచి బరువు తగ్గడం, రోగ నిరోధక శక్తి వరకు ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించగలదు ఈ టీ. అలాంటి ఈ లెమన్‌గ్రాస్ టీని ఎలా తయారు చేస్తారు? దీని వల్ల కలిగే లాభలేంటో సవివరంగా తెలుసుకుందామా..! లెమన్ గ్రాస్ టీ తయారీ విధానం..కావాల్సినవి:నీళ్లు: నాలుగు కప్పులు, నిమ్మగడ్డి: మూడు కాడలు (పచ్చివి), తేనె: మూడు చెంచాలు (బెల్లం కూడా వేసుకోవచ్చు) తయారీ: ముందుగా గిన్నెలో నీళ్లు పోసి స్టౌ మీద ఉంచి బాగా మరిగించుకోవాలి. అందులో నిమ్మగడ్డి వేసి మరో పది నిమిషాలు మరిగించి, ఆవిరి బయటికి రాకుండా మూతపెట్టేయాలి. కప్పులో తేనె వేసుకొని, తేనీటిని అందులోకి వడకట్టుకోవాలి. చక్కటి పరిమళంతో పసందైన నిమ్మగడ్డి టీ రెడీ!. మధుమేగ్రస్తులు బెల్లం ఉపయోగించొచ్చు లేదా వేయకుండా తీసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు..దీనిలో ఉండే సిట్రల్ జెరేనియల్ గుండె జబ్బులు, స్ట్రోక్‌లు వంటివి రాకుండా కాపాడుతుంది. యాంటీ కేన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంది. లెమన్ గ్రాస్‌లో ఉండే ఔషధ గుణాలు కేన్సర్‌తో పోరాడటంలో సహాయపడతాయి. సెల్ డెత్‌కు కారణమయ్యే వాటిని నివారించేలా రోగ నిరోధక శక్తిని పెంచి కేన్సర్‌తో పోరాడగలిగే శక్తిని ఇస్తుంది. గ్యాస్ట్రిక్ అల్సర్లకు వ్యతిరేకంగా ప్రభావవంతంగా ఉంటుంది. రక్తపోటుని తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేగాదు ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల నిమ్మరసం మూత్ర ఉత్పత్తిని పెంచి రక్తపోటును తగ్గిస్తుంది.కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడుతుందిబరువు తగ్గడంలో సహాయపడుతుంది, జీవక్రియను నియంత్రిస్తుంది. శరీరం నుంచి అదనపు వ్యర్థాలను తొలగించి జీవక్రియను వేగవంతం చేస్తుంది. రుతుక్రమంలో ఎదురయ్యే అధిక రక్తస్రావం వంటి అసౌకర్యాలను తగ్గిస్తుంది. ఇది ఎంత సురక్షితమైనదైనప్పటికీ అతిగా తాగితే దుష్ప్రభావాలను ఎదుర్కొనక తప్పదు. అవేంటంటే..తల తిరగడం, ఆకలి పెరగటం, నోరు పొడిబారడం, తరుచుగా మూత్రవిసర్జన, అలసట, దద్దుర్లు, దురద, శ్వాస ఆడకపోవడం, వేగవంతమైన హృదయ స్పందన వంటి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ గర్భవతిగా ఉన్నట్లయితే, వాళ్లలో తక్కువ హృదయ స్పందన రేటు లేదా తక్కువ పొటాషియం స్థాయిని కలిగి ఉంటే ఎట్టిపరిస్థితుల్లో లెమన్‌గ్రాస్ టీని తాగకూడదు.

## రాజసాన్ని ఒలకబోస్తున్న క్రిస్టల్.. మార్బుల్ టీ పాట్ సెట్లు

నూరిన పచ్చడి తీసి పెట్టాలన్నా, పులుసు కాచిపెట్టాలన్నా ఒకప్పుడు రాతిచిప్ప ఉండేది. గల్లుప్పు ఇల్లూ అదే. ఈ తరం మరిచిపోయిన ఆ రాతి వస్తువు తరహాలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్లు వస్తున్నాయిప్పుడు. రకరకాల రాళ్లతో చేసిన ఇవి రంగుల్లో, ఆకర్షణీయంగా కనిపించడమే కాదు%ॉ% ఘనంగా రాజసాన్నీ ఒలకబోస్తున్నాయి. వీటిలో టీ తాగడం మనసుకు ఉత్సాహాన్నే కాదు, సాంత్వననీ ఇస్తుందని నమ్మేవాళ్లూ ఉన్నారు. ఆ సంగతులేంటో మనమూ చూద్దాం. కొత్తతరం ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకుంటూనే ఉంటుంది. అయితే నేల విడిచి సాము చేయకుండా, పాత కొత్తల మేళవింపుగా ముందుకు వెళ్లడం అన్నది ఇంటీరియర్ నుంచి ఇంట్లో వస్తువుల దాకా అన్నింటా ట్రెండుగా మారింది. ఆ కోవలోనే క్రిస్టల్, మార్బుల్ టీ పాట్ సెట్‌లని చెప్పుకోవచ్చు. సహజ రాళ్లతో తయారైన ఇవి మామూలు పింగాణీ కప్పులతో పోలిస్తే చూసేందుకు భిన్నంగా, అందంగా కనిపిస్తాయి. నేలలో దొరికే విభిన్న రంగుల రాళ్లూ, ఉపరత్నాలతో ఈ టీ పాట్‌లు, కప్పు సాసర్ సెట్‌లను తయారు చేస్తున్నారు. తెలుపు, లేత గులాబీ మొదలు నారింజ, నీలంలాంటి నిండైన రంగుల దాకా ఉంటున్నాయిందులో. రాయి అంతా గీతలు ఉన్నట్టు కనిపించి, వివిధ వర్ణాల్లో దొరికే ఒక రకం సహజ రాయి ఆనిక్స్ కూడా ఈ కోవలో ఉంది. అంతేకాదు, క్వార్ట్ క్రిస్టల్లతోనూ, గ్రీన్ మార్బుల్‌తోనూ కూడా ఈ టీ సెట్లను తయారు చేస్తున్నారు.

# బీ గుడ్.. డూ గుడ్!

మనదేశంలో ఏడాదికి 9,400 టన్నుల ప్లాస్టిక్ వేస్ట్ కాలువలు, నదుల్లోకి చేరుతోంది. ఇందులో ఎక్కువ భాగం ప్యాకింగ్‌కు ఉపయోగించినదే ఉంటోంది. ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నాం. ఓ చిన్న హెయిర్ ఆయిల్ బాటిల్‌ని ప్యాక్ చేయడానికి దానికంటే నాలుగురెట్లు బరువున్న ప్యాకింగ్ మెటీరియల్‌ని ఉపయోగిస్తారు. అందులో కాగితంతో చేసిన అట్టపెట్టె ఉంటుంది. బాటిల్ పగలకుండా ప్లాస్టిక్ బబుల్ రేపర్ ఉంటుంది. కాగితం ఇట్టే మట్టిలో కలిసిపోతుంది. దాంతో ఇబ్బంది ఉండదు. మరి ప్లాస్టిక్ బబుల్ ర్యాపర్ ఎన్నేళ్లకు మట్టిలో కలుస్తుంది. 'వస్తువులు రవాణాలో పగలకుండా ఉండాలంటే బబుల్ ర్యాపర్ ప్లాస్లిక్‌తోనే చేయాలా? కొబ్బరిపీచుతో బబుల్ ర్యాప్ చేసాను చూడండి' అంటూ కుషన్‌ను పోలిన కాయిర్ పౌచ్‌ను చూపించింది ఖుష్బూ గాంధీ. అలాగే కాయిర్ బోర్డ్‌లో ఒక పొరలోకి గాలిని చొప్పించి బుడగలు తెప్పించింది. ముంబయిలో పుట్టి పెరిగిన ఖుష్బూ గాంధీ నిఫ్ట్‌లో మెటీరియల్ డెవలప్‌మెంట్ కోర్సు చేసింది.'గో డూ గుడ్' స్టార్టప్ ద్వారా ఎకో ఫ్రెండ్లీ ప్యాకింగ్ మెటీరియల్‌ని తయారు చేస్తోంది. ప్లాస్టిక్‌కి వ్యతిరేకంగా తనదైన శైలిలో ఉద్యమిస్తోన్న ఖుష్బూ... 'ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి' అని మైకులో గొంతుచించుకుంటే సరిపోదు, ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయం చూపిస్తే ఆటోమేటిగ్గా ప్లాస్టిక్‌ని దూరం పెట్టేస్తారు' అంటోంది. ఇంకా...'నా ప్రయోగాలు నాకు లాభాలను తెచ్చిపెడతాయో లేదో తెలియదు, కానీ సస్టెయినబుల్ లైఫ్ స్టయిల్ వైపు సమాజాన్ని నడిపించడంలో మాత్రం విజయవంతం అవుతాను' అంటోంది ఖుష్బూ గాంధీ. ఎకో ఫ్రెండ్లీ సిరా! "ప్లాస్టిక్ బబుల్ ర్యాపరే కాదు, పేపర్ మీద ప్రింటింగ్ కోసం ఉపయోగించే ఇంక్ కూడా అంత త్వరగా నేలలో ఇంకదు. పైగా మట్టిని కలుషితం చేస్తుంది. సీ వీడ్ (సముద్ర నాచు), నాచురల్ కలర్ పిగ్మెంట్స్‌తో ఇంకు తయారు చేశాం. ఒకసారి ఉపయోగించి పారేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్‌కు బదులు వ్యవసాయ వ్యర్థాలతో ప్లేట్లు తయారు చేస్తున్నాం. ఇక్కడ మరో విషయం చెప్పాలి. ఒకసారి వాడిపారేసే పేపర్ ప్లేట్‌లు, గ్లాసులకు ల్యామినేషన్‌తో కోటింగ్ వేస్తుంటారు. నేను దానికి కూడా ప్రత్యామ్నాయం కనుక్కున్నాను. ఎకో ఫ్రెండ్లీ కోటింగ్ చేస్తున్నాం. 'గో డూ గుడ్' ద్వారా మేము పది టన్నుల ప్లాస్టిక్ వాడకాన్ని నివారించగలిగాం. అలాగే ఎకో ఫ్రెండ్లీ ఇంక్‌తో ఒకటిన్నర లక్షల ఉత్పత్తులు అక్షరాలద్దుకున్నాయి. ఏడు టన్నుల బయో డీగ్రేడబుల్ బబుల్ ర్యాపర్‌లను వాడుకలోకి తెచ్చాం. ఈ ప్రయత్నంలో ఐదు టన్నుల వ్యవసాయ వ్యర్థాలు వినియోగంలోకి వచ్చాయి. లధాక్‌లో ప్లాస్టిక్ వేస్ట్! నేను ఈ రంగలోకి అడుగు పెట్టడానికి కారణం పదేళ్ల కిందటి లధాక్ పర్యటన. మారుమూల ప్రదేశాలు ప్లాస్టిక్ కవర్లతో నిండిపోయి ఉన్నాయి. షాంపూ సాషే నుంచి లేస్ ర్యాపర్ వరకు అవీ ఇవీ అనే తేడా లేకుండా ప్రతి పదార్థమూ ప్లాస్టిక్‌లోనే ప్యాక్ అవుతోందని నాకు తెలిసిందప్పుడే. ఆ చెత్త కాలువల్లోకి చేరకుండా అంతటినీ ఒకచోట పోగు చేసి తగలబెడు తున్నారు. వాళ్లకు చేతనైన పరిష్కారం అది. ఇంతకంటే పెద్ద పరిష్కారమార్గాన్ని కనుక్కోవా లని అప్పుడు అనిపించింది. ఆ తర్వాత నేను మెటీరియల్ డెవలప్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోసం స్పెయిన్‌కెళ్లాను. బయోడీగ్రేడబుల్ వస్తువులతో ప్లాస్టిక్‌కి సమాధానం చెప్పవచ్చనే ధైర్యం వచ్చింది. పీజీ పూర్తయి తిరిగి ఇండియాకి రాగానే మా తమ్ముడు, మా వారితో కలిసి పూణేలో నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'గో డూ గుడ్'కు శ్రీకారం చుట్టాను. ఇది విజయవంతంగా నడుస్తోంది" అని వివరించిందామె. ఖుష్బూ పేరుకు తగినట్లు పరిమళభరితంగా తన విజయ ప్రస్థానాన్ని రాసుకుంటోంది. మరి... మనం మన చరిత్రను ఏ సిరాతో రాసుకుందాం... మట్టిని కలుషితం చేసే ఇంకుతోనా లేక మట్టిలో కలిసిపోయే ఇంకుతోనా. మనమే నిర్ణయించుకోవాలి.



# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..? ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి



ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.

# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్థాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ 2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్థాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలోవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్ విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రోటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆంద్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.



## హాలీవుడ్ మ్యాగజైన్‌లో దీపికా పడుకొణె

డెడ్‌లైన్స్ గ్లోబల్ డిస్‌రప్టర్స్ అనే హాలీవుడ్ మ్యాగజైన్ ప్రతీ ఏడాది.. ప్రపంచవ్యాప్తంగా వినోదరంగంలో రాణిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రముఖ నటీనటుల జాబితాను విడుదల చేస్తుంది. ఇటీవలే విడుదల చేసిన ఈ ఏడాది జాబితాలో ప్రముఖ బాలీవుడ్ అగ్రతార దీపికా పదుకొణె చోటు దక్కించుకుంది. ఈ గౌరవాన్ని అందుకున్న ఏకైక భారతీయ నటిగా దీపిక నిలిచింది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నటించిన సినిమా విజయం అందుకోవాలి, బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురవాలి, పాత్ర మెప్పించాలి, సినీ ప్రియులు కథనంతో పాటు సాగిపోయేలా కథలను ఎంపిక చేసుకోవాలి, అవార్డులు ప్రశంసలు దక్కాలి, మంచి స్థాయిలో ఉండాలి..ఇలా ఇవే ముఖ్యమంటారు కొందరు నటీనటులు. నా దృష్టిలో ముఖ్యమైనవి ఏమైనా ఉన్నాయంటే అది ఒక మంచి వ్యక్తిగా ఎదగడం, మంచి వ్యక్తులతో సమయం గడపడం, సెట్‌లోని అనుభవాలను మర్చిపోలేని జ్ఞాపకాలుగా గుర్తుచేసుకోవడం. ఇవే నాకు ముఖ్యం. ఇప్పుడీ గౌరవానికి కూడా కారణం అదే అని నా అభిప్రాయం'. మనం చెప్పే కథల వల్లే ఈ ప్రపంచంలో మార్పులు వస్తున్నాయని నేననుకోవట్లేదు. ప్రేక్షకులు మెచ్చేలా, ఆశ్చర్యపోయేలా, ఆసక్తికరమైన కథలు మాత్రమే మనం చెబుతున్నాం. అదే జరుగుతుంది కూడా'. 'ఓం శాంతి ఓం' సినిమా కోసం నేను అసలు ఆడిషన్ ఇవ్వలేదు. 2007లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ చిత్రంతోనే నేను బాలీవుడ్‌కి పరిచయమయ్యా. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఏ ఆడిషన్ చేయకుండానే నన్ను ఎంపిక చేశారు. అలా మొదలైన నా ప్రయాణంలో ఎన్నో నేర్చుకున్నా'. 'బాలీవుడ్‌లోనే కాదు హాలీవుడ్‌లోనూ నన్ను ప్రేక్షకుల ఆదరిస్తున్నారు. పదేళ్ల క్రితం నేను హాలీవుడ్ సినిమాలకు ఆడిషన్ ఇచ్చా. అక్కడంతా కొత్త విధానం. అక్కడి సినిమాలోని నటనకు తగ్గట్టు నేను ఫాన్సీ యాక్టింగ్ స్కూల్లో చేరలేదు, ఇంగ్లిష్ నటనలో శిక్షణ తీసుకోలేదు. కానీ ఒక్కసారి హాలీవుడ్‌లో అడుగుపెట్టిన తర్వాత ఇంగ్లిష్ సినిమాలకి తగ్గ నైపుణ్యాలను నేర్చుకున్నట్లు చెప్పారు.



## 'హరిహర వీరమల్లు' కోసం పాట పాడబోతున్న పవన్ కళ్యాణ్.?

ఏపీ డిప్యూటీ సీఎం, నటుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ హరిహర వీరమల్లు పిరియడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం మళ్లీ మొదలైన విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం విజయవాడలో శరవేగంగా జరుపుకుంటుంది. అలాగే మూవీని 2025 మార్చి 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఇదిలా వుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ ఒక పాట పాడినట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఈ పాటకు సంబంధించిన షూటింగ్‌ను కూడా కంప్లీట్ చేసుకున్నట్లు సమాచారం. అయితే ఈ పాటను దీపావళి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. కాగా.. దీనిపై ప్రకటన రావాల్సి ఉంది. గతంలో పవన్ కళ్యాణ్ ఖుషి, తమ్ముడు, జానీ, గుడుంబా శంకర్, పంజా, అత్తారింటికి దారేది, అజ్ఞాతవాసి వంటి సినిమాల్లో పాట పాడి అలరించారు. అయితే హరిహర వీరమల్లు సినిమా కోసం కూడా పాట పాడుతుండడంతో ఫ్యాన్స్ పండగా చేసుకుంటున్నారు. దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. రెండు భాగాలుగా వస్తున్న ఈ చిత్రం మొదటి పార్ట్ 'హరిహర వీరమల్లు పార్ట్: స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో ప్రేక్షకుల రాబోతున్నది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## దేవరలో జాన్వీ నటనకు బాయ్‌ఫ్రెండ్ ఫిదా

ఎన్టీఆర్– జాన్వీకపూర్ జంటగా నటించిన చిత్రం 'దేవర' శుక్రవారం ప్రేక్షకుల ముందుకువచ్చింది. తాజాగా దీనిని జాన్వీకపూర్ బాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా వీక్షించారు. జాన్వీ యాక్టింగ్‌కు ఆయన ఫిదా అయ్యారు. ఆమె స్క్రీన్ ప్రజెన్స్‌కు మైమరిచిపోయారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ 'దేవర' నుంచి జాన్వీకపూర్ ఫొటో షేర్ చేసిన ఆయన.. 'నేనేమైనా కలలో ఉన్నానా?' అని కామెంట్ చేశారు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని బాగా ఆకర్షిస్తోంది. మీ రిలేషన్ గురించి త్వరగా అనౌన్స్ చేయండి అంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్‌కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ డేటింగ్‌లో ఉన్నట్లు ఎంతోకాలంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. బీటౌన్‌లో జరిగే పార్టీలు, తిరుమలకు కలిసి వెళ్లి రావడంతో ఈ ప్రచారం జోరందుకుంది. 'మైదాన్' ప్రమోషన్స్‌లో అతడి నిక్‌నేమ్‌తో కూడిన నెక్లెస్‌ను జాన్వీ ధరించడంతో ఆ వార్తలకు బలం చేకూరినట్లైంది. 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో.. 'మీ స్పీడ్ డయల్ లిస్ట్‌లో ఎవరి నంబర్లు ఉంటాయి?' అని హోస్ట్ ప్రశ్నించగా తన తండ్రి, చెల్లి, శిఖర్ పేరు చెప్పారు జాన్వీ. ఫ్లోలో ఆమె ఆ పేరు చెప్పడంతో వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.'దేవర' విషయానికి వస్తే.. ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ తెరకెక్కించిన యాక్షన్ డ్రామా ఇది. జాన్వీకపూర్ కథానాయిక. ఇందులో ఆమె తంగం పాత్రలో కనిపించారు. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం తొలిరోజు మంచి వసూళ్లు అందుకున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా సుమారు రూ.77 కోట్లు రాబట్టినట్లు టాక్.



## సంగ్రామ్ భలేరావ్‌గా రణ్‌వీర్ సింగ్



సంగ్రామ్ భలేరావ్‌గా 'సింగమ్ అగైన్'తో అలరించేందుకు సిద్ధమవుతున్నాడు బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్. రోహిత్ శెట్టి దర్శకత్వంలో రానున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రమిది. రణ్‌వీర్ తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచారం. ఈ షూటింగ్ పూర్తయ్యాక అదిత్య ధర్‌తో ఓ సినిమాని ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. దానికి 'ధురంధర్' అనే టైటిల్‌ని ఖరారు చేసినట్టు తెలిసింది. 'ఈ కలయికలో రానున్న తొలి చిత్రం కాబట్టి చిత్రబృందం ఈ సినిమాని ఎంతో ప్రత్యేకంగా తెరకెక్కించనుంది. ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ని రాజకీయాలు, గ్యాంగ్‌వార్ నేపథ్యంలో రూపొందించనున్నారు. జూన్‌లో దీని చిత్రీకరణను మొదలుపెట్టనున్నారు' అని సన్నిహితవర్గాలు తెలిపాయి.



## సూర్యకు జోడీగా బుట్టబొమ్మ

సూర్య కథానాయకుడిగా కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం రూపొందుతోన్న సంగతి తెలిసిందే. 2డి ఎంటర్‌టైన్‌మెంట్స్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా జూన్ తొలి వారం నుంచి అండమాన్ దీవుల్లో చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్ర బృందం. ఇందులో భాగంగా సూర్యకు జోడీగా పూజా హెగ్డేను ఖరారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయంపై ఆమెతో సంప్రదింపులు పూర్తయినట్లు తెలిసింది. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందనుంది. తొలి షెడ్యూల్ దాదాపు 40రోజులకు పైగా సాగనున్నట్లు తెలుస్తోంది. దీంట్లో మలయాళ నటుడు జోజు జార్జ్ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.




## హీరామండి మరువలేని అనుభవం

మనీషా కోయిరాలతో నటించడం అదృష్టం: సోనాక్షి ప్రస్తుతం 'హీరామండి'కు సంబంధించిన వార్తలే కనిపిస్తున్నాయి. ఇటీవల విడుదలైన ఈ సిరీస్ ప్రశంసలు అందుకుంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సోనాక్షి సిన్హా తన సహనటి మనీషా కొయిరాలకు క్షమాపణలు చెప్పినట్లు వెల్లడించారు. 'నాకు మనీషా అంటే ఎంతో ఇష్టం. 'హీరామండి: ది డైమండ్ బజార్' వెబ్‌సిరీస్ మొత్తం చూసిన తర్వాత ఆమెకు క్షమాపణలు చెప్పాను. కొన్ని సన్నివేశాల్లో భాగంగా ఆమెతో దురుసుగా ప్రవర్తించాను. సిరీస్ చూశాక నేను వాటిని ఎలా చేయగలిగాను అనిపించింది. అందుకే సారీ చెప్పాను. ఆమె గొప్ప నటి. తన సహనటులను ఎంతో ప్రోత్సహిస్తారు. షూటింగ్ మొత్తం సరదాగా గడిపాం. అంత గొప్ప నటితో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం. మళ్లీ ఆమెతో నటించే రోజు కోసం ఎదురుచూస్తున్నా' అన్నారు. ఇక సంజయ్ లీలా భన్సాలీ గురించి మాట్లాడుతూ.. 'ఆయన దర్శకత్వంలో నటిస్తే కష్టపడాల్సిన అవసరం లేదు. సీన్‌కు ముందే అన్ని విషయాలు చర్చిస్తారు. భన్సాలీ నన్ను మెచ్చుకోవడం ఎప్పటికీ మర్చిపోలేను. ఇంత గొప్ప పాత్రను ఇచ్చినందుకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటాను' అని చెప్పారు. 'హీరామండి'లో సోనాక్షీ ద్విపాత్రాభినయం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆమె నెగెటివ్ ఛాయలున్న పాత్రల్లో కనిపించారు. వేశ్యల జీవితాల ఆధారంగా ప్రముఖ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ రూపొందించిన ఈ సిరీస్‌లో మనీషా కొయిరాలా, అదితిరావు హైదరి, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్ ఇతర కీలకపాత్రలు పోషించారు. దీనిపై బాలీవుడ్‌స్టార్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com